17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 27 జులై 2024 | పేజీలు 10

## మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుంది : హోంమంత్రి

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్టరంలో మహిళలకు ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి, భద్రత విషయంలో అండగా ఉంటుందని హోంమంత్రి అనిత హామీ ఇచ్చినట్లు రాష్ట్ర మహిళ కార్యదర్శి గుండాల లీలావతి పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయంలో హోంమంత్రి ఆద్వర్యంలో నిర్వహించిన టీడీపీ మహిళా నాయకురాళ్ళతో హార్దిక సమావేశంలో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మహిళలపై ఎక్కడ అన్యాయం అక్రమం జరిగినా టీడీపీ పార్టీ వారికి అండగా ఉంటుందని, అటువంటి వారికి కఠినంగా శిక్షలు వేయాలని ప్రభుత్వపెద్దలు పేర్కొన్నట్లు తెలియచేశారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక మైన చట్టాలు తీసుకొని ప్రజల్లోకి వస్తున్నామని తెలిపారు. ఆడపిల్లలు, మహిళలు ఎటువంటి భయం లేకుండా, ప్రశాంతంగా తమ పనులు చేసుకునేలా ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చామని హోమ్ మంత్రి తెలిపారన్నారు. టీడీపీ లో మహిళలకు పెద్ద పీట వేస్తారని గుండాల లీలావతి తెలియజేసారు. అనంతరం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌ని కూడ కలవడం జరిగిందని పేర్కొన్నారు. హోమ్ మంత్రితో హార్దిక సమావేశంలో టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.



## జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందించండి

**జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ జిల్లా వృత్తినైపుణ్య అభివృద్ధి కమిటీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారంకలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జిల్లా వృత్తి నైపుణ్య అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల గురించి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువత కోరుకుంటున్న రంగంలో దానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులను గుర్తించాలని పరిశ్రమలు, ఎంప్లాయిమెంట్, డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని భారీ, మధ్య, చిన్న తరగతి పరిశ్రమలలోని అవకాశాలను ఇదివరకే గుర్తించిన అవకాశాలను యువతకి జాబ్ మేళాల ద్వారా ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్ ద్వారా ఉపాధి కల్పించవలసిందిగా సూచించారు. జిల్లాలో ఉన్న ఇతర పెద్ద పరిశ్రమలను, కంపెనీలను, వ్యాపార సంస్థలను సంప్రదించి, వారి అవసరాల



కనుగుణంగా జిల్లాలో ఉన్న నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇప్పించి, వారికి ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, ఇంజనీరింగ్ కోర్సులు చేసిన వారిని గుర్తించి వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే ఎలక్ట్రీషియన్, వైర్ మెన్, మోటార్ మెకానిక్ విభాగాలతో ప్లంబర్, తాపీ, కార్పెంటర్ తదితర అంశాల్లో కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో నైపుణ్య శిక్షణకు సంబంధించిన యాప్ ను డెవలప్ చేసి, కంపెనీలు వ్యాపార సంస్థలు, పారిశ్రామిక సంస్థలతో అనుసంధానం చేసి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో స్టేట్ హొటల్ మేనేజ్మెంట్ కోర్సు కాలేజీలో యువతకు

మిగతా 2లో

# బోగస్ పింఛన్లపై కొరడా

**2.5 లక్షలకు పైగా పెన్షన్ లబ్ధిదారులు**

**30 వేలకు పైగా బోగస్ లబ్ధిదారులు ఉన్నట్లు అధికారుల అంచనా**

**వైకాపా కార్యకర్తలు, నాయకులు లబ్ధి పొందుతున్నట్లు గుర్తింపు**

**ఏరివేతకు రంగం సిద్ధం చేసిన ఉన్నతాధికార బృందం**



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌కు అదనంగా అర్హత మేరకు మరో వెయ్యి నుండి రూ.10వేల వరకు పెంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లబ్ధిదారులకు కొత్త ప్రభుత్వంలో తీయని కానుకను అందించారు అంతేకాకుండా 11 రకాల పెన్షన్‌లో నిబంధన మేరకు వికలాంగులకు చర్మ కార్మికులకు, నేత కార్మికులకు, డప్పు కళాకారులకు, మత్స్య, కలుగీత, యూకేసియు ఇలా అందరికీ ప్రకటించిన మేరకు పెన్షన్లు పెంచి అందిస్తున్నారు. అయితే అధిక మొత్తంలో పెన్షన్లు అందుతూ ఉండటంతో ఇందులో బోగస్ లబ్ధిదారులు కూడా అధికంగా ఉన్నట్లు అధికార యంత్రాంగం రాష్ట్రవ్యాప్తంగా గుర్తించింది ఎలాంటి అర్హత లేని వారు, అప్పటి ప్రభుత్వంలో వైకాపాకు చెందిన నాయకులు కార్యకర్త లు కూడా ఇందులో అర్హత లేకున్నా ఉన్నట్లు ప్రభుత్వ ధనాన్ని పెన్షన్ రూపంలో దోచుకు తింటున్నారన్న ఆరోపణలు ఉండడంతో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అనధికారకంగా ప్రజాధనాన్ని తింటు న్నా వారిపై చర్యలుచేపడుతున్నారు. ఇక జిల్లా విషయాన్ని పరిశీలిస్తే చిత్తూరు జిల్లాలో గత ప్రభుత్వహయాం నుండి ఇప్పటివరకు సుమారు రెండు లక్షల 50వేలకు మందికిపైగా వివిధ రకాల పెన్షన్లను పొందు తున్నారు. అందులో వేలాది సంఖ్యలో బోగస్ పెన్షన్ దారులు అధికంగా ఉన్నారని అలాగే గత ప్రభుత్వానికి చెందిన కార్యకర్తలు నాయకులు సైతం పెన్షన్లను నేటికీ దర్జాగా పొందుతున్నారని అధికారులకు ఫిర్యాదులు రావడంతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నిజమైన లబ్ధిదారులకు అందించాలని ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా యంత్రాంగం ఈ బోగస్ లబ్ధిదారులను ఏరిపారేందుకు కొరడా జులుపించింది. అందులో భాగంగా జిల్లాలోని

మిగతా 2లో

## ఇసుక మాఫియాకు అడ్డుకట్ట లేదా..?

**స్వర్ణముఖి నదిలోని ఇసుకను మింగేస్తున్న ఇసుక తిమింగలాలు**

**మామూళ్ల మత్తులో పోలీస్, రెవెన్యూ అధికారులు**

**మామూళ్లు కడితే గ్రీన్ సిగ్నల్ లేదంటే మెరుపు దాడులు**

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ముమ్మారెడ్డి గుంట కలవకూరు మధ్యలో ఉన్న స్వర్ణముఖి నది నుండి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంటే అక్రమఇసుక రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేయలేని పరిస్థితిలో ఉన్నారని గ్రామస్తులు పలు విమర్శలు చేస్తున్నారు. మండలంలోని పుల్లూరు కలవకూరు మమ్మారెడ్డిగుంట గ్రామాలకు చెందిన కొంతమంది ఇసుక తిమింగలాలు విచ్చలవిడిగా నదిలోని ఇసుకను మింగేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాకు స్వర్ణముఖి నదిలో రోడ్డును



ఏర్పాటు చేసుకున్నారు. చీకటి పడగానే ఇసుక ట్రాక్టర్లు స్వర్ణముఖి నదిలో వాలుతున్నాయి. అక్కడ ట్రాక్టర్లో ఇసుక నింపుకుంటున్న అడిగే వారే లేరంటున్నారు. కొందరు బహిరంగంగానే పగలే ఇసుక అక్రమరవాణా జోరుగా తరలిస్తున్నారు. అక్రమ దారులకు స్వర్ణముఖి నదిలోని ఇసుక కాసుల వర్షం కురిపిస్తోంది. ఐదేళ్లుగా అక్రమ ఇసుక రవాణా చేసిన వారంతా ఆర్థికంగా బాగా బలపడినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇలా ఇసుక తిమింగలాలు అక్రమరవాణా జోరుగా చేపడుతుంటే మండలంలోని పోలీసు రెవెన్యూశాఖ అధికారులు మాత్రం మామూళ్ళ మత్తులో కళ్ళుమూసుకుని నిద్రపోతున్నారు. అధికారులు మాముళ్ళు కట్టిన వారికి పచ్చ జెండా ఊపుతూ మాముళ్ళ కట్టని వారికి మెరుపుదాడులు చేస్తున్నారు. ఇటీవల నామ్‌కే వాస్తిగా దాడులు చేసిన పోలీసులు ఇసక ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. అయినప్పటికీ ఇసుక అక్రమ రవాణాలో జోరు తగ్గలేదు. మండలంలో స్థానికు లు మాత్రమే కాకుండా బయట నుంచి కూడా వచ్చి ఇసుకను అక్రమ రవాణా చేసుకొని పోతున్నారన్నారు. అధికారులు ఇప్పటికైనా మామూళ్ల మత్తు నిద్రలో నుండి మేల్కొని అక్రమ ఇసుక రవాణా చర్యలకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పాడి రైతులకు పశుసంవర్ధక సహాయకులు అందుబాటులో ఉండండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో పాడి రైతులకు అవసరమైన సేవలందించేందుకు సచివాలయ స్థాయిలో గల పశుసంవర్ధక సహాయకులు వారికి అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మ్యాంగో భవన్ నందు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 282 మంది పశుసంవర్ధక సహాయకులతో జిల్లా కలెక్టర్ సమావేశమై క్షేత్ర స్థాయిలో పశుసంవర్ధక శాఖ ద్వారా అందించే సేవలు, జిల్లాలో పాల ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన చర్యలు, పశు సంవర్ధక సహాయకులకు క్షేత్ర స్థాయిలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం తోడ్పాటు, తదితర అంశాలకు సంబంధించి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 31 మండలాలలో దాదాపు 5 లక్షల 50 వేల మంది రైతులు వ్యవసాయంతో పాటు పాడిపోషణపై ఆధారపడి జీవిస్తున్నారని, వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ పాడి పోషణే జీవనాధారంగా ఉందన్నారు. పశుసంవర్ధక సహా



యకులు వారి పరిధిలో ఉన్న పాడి పశువులకు సంబంధించిన పూర్తిసమాచారంతో పాటు రైతులకు సకాలంలో అందుబాటులో ఉండి సేవలందించేలా కృషి చేయాలన్నారు. సచివాలయ పరిధిలో ఉన్న పాడిరైతులతో సత్సంబంధాలను కలిగి ఉండి పాడి పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్యలపై వారికి అవగాహన కలిగించి రైతుల ఆదాయం పెంచేలా చూడాలన్నారు. పాడి పశువుల పట్ల జాగ్రత్త వహించి ఎటువంటి పరిస్థితిలో అయినా అందుబాటులో ఉండి సేవలందిస్తామన్న భరోసా రైతులకు ఇవ్వాలన్నారు. పశుసంవర్ధక సహాయకులు ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి సా.5 గంటల వరకు గ్రామంలో సచివాలయంలో

మిగతా 2లో

## నారాయణ పాఠశాలలో విద్యార్థుల మ్యాచింగ్ కలర్ డ్రెస్ ప్రదర్శన

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని నారాయణ పాఠశాలలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ విద్యార్థులకు మ్యాచింగ్ కలర్‌డ్రెస్ ప్రదర్శన అట్టహాసంగా జరిగింది. నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులు మరియు వారి తండ్రులు ఒకే రకమైన ఒకే రంగులు వెలిగిన దుస్తులు ధరించి ప్రదర్శన నిర్వహించారు. నారాయణ సంస్థల ఏజీఎం గురవయ్య మాట్లాడుతూ



విద్యార్థులలో రంగుల పట్ల అవగాహన కల్పించడానికి ఈ ప్రదర్శన ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. క్లస్టర్ ప్రిన్సిపాల్ నూర్ రియాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు జరిపే బోధనా కార్యక్రమాలలో వారిని స్వతహాగా భాగస్వామ్యులు చేయడం కృత్యాధార బోధనలో ఉత్తమమైన పద్ధతి అని, అందువల్లనే తమ విద్యాసంస్థలలో జరిపే ప్రతి కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం గురవయ్య, క్లస్టర్ ప్రిన్సిపాల్ నూర్ రియాజ్, ప్రిన్సిపల్ మల్లికార్జున, ఏవో గౌస్ బాషా, కోఆర్డినేటర్ పుష్పలత, వైస్ ప్రిన్సిపల్ విజిత, విద్యార్థులు, తండ్రులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారం అగ్నికి ఆహుతి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం జువ్వలపాలెంలో శు



క్రవారం కోళ్ల ఫారం దగ్ధమైన సంఘటన జరిగింది. జువ్వలపాలెం గ్రామానికి చెందిన ముత్యాలయ అనే రైతు తన వరికట్లను తగలబెట్టగా గాలికి నిప్పు రవ్వలు ఎగిరి సమీపంలోనే ఉన్న కోళ్ల ఫారంకి మంటలు అంటుకుని పూర్తిగా దగ్ధమైంది. ఈ దుర్ఘటనలో కోళ్ల ఫారానికి చెందిన కోళ్ళు, షెడ్లు అన్నీ పూర్తిగా కాలిపోవడంతో సుమారు 15 లక్షల రూపాయలు నష్టపోయానని, అదేవిధంగా ముత్యాలయ్య అనే రైతు తన పట్ల కక్షతోనే ఈ సంఘటనకు పాల్పడ్డాడని కనుక అధికారులు తనకు న్యాయం చేయాలని దాసరి చిరంజీవి కోరుతున్నారు. సంబంధిత అధికారులు అగ్ని ప్రమాదం పట్ల విచారణ జరిపించి న్యాయంచేయాలని చిరంజీవి కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

## నామినేటెడ్ పదవి కల్పించండి... సీఎం పులిగోరు విజ్ఞప్తి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వంలో చేపట్టే నామినేటెడ్ పదవులలో తనకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పులిగోరు మురళీకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఆయన సీఎం చంద్రబాబును మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్ఛవి ఇచ్చి అభినందించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు



గెలుపు కోసం పులిగోరు మురళీకృష్ణారెడ్డి కృషి చేసి, భారీ మెజారిటీతో గెలిపించారని సీఎంకు వివరించారు. అటువంటి పులిగోరు మురళి కృష్ణారెడ్డికి నామినేటెడ్ పదవి ఇచ్చి ఆదరించాలని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సీఎంకు తెలియజేశారు.

## అమరావతిలో మంత్రి కలిసిన నగర పాలక కమిషనర్

**తిరుపతి నగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రమంత్రి నారాయణని అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య శుక్రవారం రాష్ట్రంలోని అన్ని మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్లతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ నారపురెడ్డి మౌర్య తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గూర్చి, చేయాల్సిన అభివృద్ధిని మంత్రికి వివరించారు.

## క్రిమినల్ చట్టాలను మార్చకండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారతీయ న్యాయ సంహిత పేరుతో అమలులోకి వచ్చిన



మూడు కొత్త క్రిమినల్ చట్టాలను అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఎస్వి యూనివర్సిటీ లార్డ్ డిపార్ట్మెంటు వద్ద కరపత్రాలను ఆవిష్కరించి న్యాయ విద్యార్థులకు కరపత్రాలను వితరణ చేశారు. రేపు నిర్వహించే న్యాయ సంహిత సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు సుంకల రాజేంద్రప్రసాద్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి హాజరవుతున్నారని తెలిపారు. దీనికి అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు న్యాయవాదులు విద్యార్థిని విద్యార్థులు హాజరు కాగలరని కోరుతున్నామన్నారు. వారు మాట్లాడుతూ క్రిమినల్ చట్టాల్లో మార్పులు తేవడం వలన మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందన్నారు. మనుధర్మ శాస్త్ర సిద్ధాంతాన్ని ముందుకు తీసుకోవడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్ర పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్ జయచంద్ర, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.సాయిలక్ష్మి, గండికోట నాగవెంకటేష్, గండికోట చిన్నబాబు, రవి, గిరి పాల్గొన్నారు.

## జిల్లాలో బోగస్ పెన్షన్లపై కొరడా

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుతప్రజా ప్రతినిధుల సహకారంతో ఏరివేతకు రంగం సిద్ధం చేసింది. ఇక పెన్షన్ విధానాన్ని పరిశీలిస్తే జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 50 వేలకు పైగా ఉన్న పెన్షనర్లకు ప్రతినెల ప్రభుత్వం నుండి పెంచిన పెన్షన్ల ప్రకారం 181 కోట్ల రూపాయలపైగా ప్రభుత్వం అందిస్తోంది ఇందులో అర్హత మేరకు ఉన్నవారు లబ్ధి పొందుతుంటే ఎలాంటి అర్హత లేకుండా పెన్షన్లు పొందడం కోసం ఆధార్ కార్డులలో పుట్టిన తేదీలను మార్పు చేసి అలాగే నకిలీ వైద్య ధ్రువపత్రాలతో వికలాంగుల పెన్షన్లు పొందుతున్నట్లు కూడా సమాచారం అందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అంతేకాకుండా సదరన్ ద్వారా కొంతమంది వైద్యులు 10 నుండి 50 వేల రూపాయల వరకు డబ్బులు తీసుకొని మరి నకిలీ వైద్య ధ్రువపత్రాలను అందించినట్లు కూడా తీవ్రమైన ఆరోపణలు రాష్ట్రంగానే కాకుండా జిల్లాలో కూడా అధికంగా ఉండడంతో వైద్యులపై కూడా చర్యలకు ఉన్నతాధికార యంత్రం ఉపక్రమించింది. జిల్లా వ్యాప్తంగా ఉద్యాప పెన్షన్ల కింద ప్రభుత్వం సుమారు 1,45,000 మందికి అలాగే వితంతు పెన్షన్ల క్రింద సుమారు 59 వేల మందికి పైగా పాక్షిక వైకల్యం కలిగిన 35,000 మందికి పైవారితోపాటు పూర్తి దివ్యాంగులకు సంబంధించి వారికి కూడా పెంచిన పెన్షన్లను అందిస్తోంది అందులో వృద్ధాప్య వితంతులకు 4వేల రూపాయల చొప్పున పాక్షిక వికలాంగులకు రూ.6వేలు, దివ్యగులకు రూ.15వేలు చొప్పున పెన్షన్లు అందిస్తుండడంతో గతంలో ఉన్న బోగస్ లబ్ధిదారుల కాకుండా ఇప్పుడు కూడా అధిక సంఖ్యలో అనధికారకంగా పెన్షన్లు పొందేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని అధికార యంత్రం నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రభుత్వ బలాన్ని అందించేందుకు చేపట్టవలసిన చర్యలపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక విధాలుగా వివిధ రకాల ప్రణాళికల ద్వారా అధికారులకు దిశ దశ నిర్ణయించేశారు.

ఈ మేరకు తమ ప్రభుత్వంలో ఏ ఒక్క అనహర్హుడికి ప్రభుత్వ లబ్ధిని అందించే ప్రసక్తే రాకూడదని కూడా హెచ్చరికలు జారీ చేశారు. నిబంధన అతిక్రమించేవారు ఎలాంటి వారినైనా ఉపేక్షించకూడదని కూడా స్పష్టమైన ఆదేశాలను కూడా జారీ చేసి ఉన్నారు. అలాగే ప్రస్తుతం జిల్లాలో ఉన్న 30 వేలకు పైగా లబ్ధిదారులను ఏ విధంగా గుర్తించి ఏ విధంగా వారిని తొలగించి ప్రభుత్వ దళాలు మిగిలించి ఆ ధనాన్ని నిజమైన లబ్ది దారులకు ఎలా అందించనున్నారు వేచి చూడడంతో పాటు ఇప్పటివరకు బోగస్ పేరుతో ఐదు సంవత్సరాల పాటు లక్షల రూపా యలు దోచుకున్న వారిని ఏ విధంగా శిక్షిస్తారో వేచి చూడవలసిందే..

## ఆదర్శనీయుడు కలికి మాధవ రెడ్డి

### ఘనంగా కే.యం.ఆర్. జన్మదిన వేడుకలు నిర్వహించిన అభిమానులు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ప్రముఖ వ్యాపారవేత్త, కెఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ అధినేత, మాజీ ఎన్‌డిసిసిబి డైరెక్టర్ కలికి మాధవ రెడ్డి జన్మదిన వేడుకలు కేఎంఆర్ కన్వర్షన్ సెంటర్లో ఆయన అభిమానులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నవోదయ స్కూల్ అధినేత పద్మనాభరెడ్డి, టిఎంఆర్ కాలేజీ అధినేత టీ మనోహర్ రెడ్డి, విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత గోపాల్ నాయుడు, విజన్ స్కూల్ అధినేత సురేష్ రెడ్డి, గొట్టి కాటి రవి రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. అభిమానుల నడుమ కోలాహాలముగా భారీ కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కలికి మాధవరెడ్డి పదిమంది మంచి కోరే వ్యక్తిగా తన దగ్గరికి వచ్చే ప్రతి పేదవాడికి తన వంతు సహాయ సహకారాలు అందించే గొప్ప వ్యక్తిగా మా అందరికీ ఆదర్శనీయుడని, మా వెన్నుతట్టి ముందు నడిపించే గొప్ప ఆదర్శమూర్తిగా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందని మేము చేసే ఈ కార్యక్రమం చంద్రుడికి ఒక నూలుపోగుతో సమానమని ఈ జన్మదిన వేడుకలకు వచ్చిన ముఖ్య అతిథులు అభిమానులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పసల చంద్రయ్య, అభిమానులు పాల్గొన్నారు.



## జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందించండి

(మొదటిపేజీ తరువాయి)

శిక్షణ అందించి వారిని వివిధ హోటల్లో వారు ఆన్ జాబ్ ట్రైనింగ్‌లో ఉన్నారని, న్యాక్ ద్వారా భవన నిర్మాణ రంగంలో శిక్షణ ఇచ్చి వారికి టూల్ కిట్ అందించి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ స్కిల్ డెవలప్మెంట్ కమిటీ కన్వీనర్ డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభావతి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జడ్‌ఎం ఎపిఐఐసి, రీజనల్ స్కిల్ డెవలప్మెంట్ అధికారి, ఎన్ శ్యామ్మోహన్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఆర్. లోకనాథం, శ్రీపద్మావతి యూనివర్సిటీ శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ ప్రతినిధులు, ఎల్డిఎం విశ్వనాథ రెడ్డి, ఎడి న్యాక్ సతీష్ చంద్ర, మెప్మా ప్రతినిధి కృష్ణవేణి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, గోపి కృష్ణ, ఐటిఐ, పాలిటెక్నిక్ కన్వీనర్స్, ఎస్సీ, ఎస్టి,బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ, కార్పొరేషన్ ప్రతినిధులు, ఏపీఎస్–ఎస్డిసి, సీడ్ యాప్, ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు పశుసంవర్ధక సహాయకులు అందుబాటులో ఉండండి

(మొదటిపేజీ తరువాయి)



అందుబాటులో ఉంటూ వారి పరిధిలో గల 300 నుండి 400 వరకు గల పాడి పశువుల క్షేమాలను చూసుకోవాలని, దీనితో పాటు గొర్రెల పంపకం పై మరింత అవగాహన కలిగించాలని, డైరీల నుండి రైతులకు రావలసిన నగదు అందుతున్నదా లేదా, రైతులకు ఎవరికైనా మరిన్ని పశువులు అవసరం అవుతున్నదా అనే విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. డిఆర్డిఏ ద్వారా ఎస్ హెచ్ జి గ్రూప్ వారికి పశువుల పంపకం, షెడ్ ల ఏర్పాటు వంటి స్కీమ్ లకు అర్హులను గుర్తించాలన్నారు. పాలిచ్చే పశువులు రోజుకు ఇస్తున్న పాలు పరిమాణంను పరిశీలించాలని, తక్కువ పాలు అందిస్తున్న పశువులకు అవసరమైన పోషణ, చికిత్స, రైతులకు అవసరమైన ఆర్థిక సహాయం, తదితర సమాచారం సేకరించాలన్నారు. ఈ సమాచారం ద్వారా వారికి సహాయం చేయడానికి జిల్లా యంత్రాంగం ద్వారా కృషి చేయ డం జరుగుతుందన్నారు. పశు సంవర్ధక సహాయకులు పనితీరును ప్రతి 15 రోజులకు ఒక సారి జిల్లాలోని రైతుల ద్వారా సమీక్షించడం జరుగుతుందన్నారు. రైతులకు అందుబాటులో ఉంటూ రోజుకు కనీసం 4 నుండి 5 మంది రైతులతో మాట్లాడాలని, అలాగే పాడిపశువులకు అందిస్తున్న సేవలను రిజిస్టర్‌లలో నమోదు చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా రిజిష్టర్‌లను పరిశీలించడం జరుగుతుంద న్నారు. ఈ సమావేశంలో భాగంగా పశుసంవర్ధక సహాయకులు పాడి పశువులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన మందులను అందివ్వాలని దీనితోపాటు ఉచితంగా సైలేజ్, టిఎంఆర్ కూడా రైతుల కోరుతున్నారని, పాడి పశువు చనిపోతే వారికి ఆర్థిక సహాయం చేయమని కోరుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా పరిశీలిస్తా నని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ జేడి డా. ప్రభాకర్, సహాయ సంచాలకులు, పశుసంవర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు మండలపరిధిలోని మేకనూరు గ్రామంలోని ఎంపీయూపి పాఠశాలలో అంగన్యాడీ కార్యకర్తలు బేటీ బచావో – బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో. బాగంగా బాల్య వివాహాలపై విద్యార్థులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, మహిళా పోలీస్, అంగ న్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ బాలికలను రక్షించడం అందరి బాద్యత అన్నారు.



ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కవిత మహిళా పోలీస్ అనూష, అంగన్వాడీలు ప్రసన్న, శంకరమ్మ. సుబ్బరత్నమ్మ ఆశాలు. సౌజన్య, నారాయణమ్మ, టిడిపి నాయకులు ముమ్మడి అమరేంద్ర, మన్నూరు శ్రీనివాసులు రెడ్డి , స్కూలు హెడ్ మాస్టర్ బెంజ్ మేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ గ్రామ సభలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని వల్లిపేడు, తిక్కవరం, తిప్పగుంటపాళెం, ఎగువరాజు పాళెం, తీపనూరు, కడివేడు, అన్నంబాక, తిమ్మనగారి పాళెం తదితర గ్రామాల్లో సామాజిక తనిఖీ సభలు నిర్వహించారు. గ్రామాల్లో ప్రభుత్వం నుంచి సంక్షే ఫలాలు అందుకున్న లబ్దిదారులను విచారించారు. అనంతరం గ్రామ సభల్లో నిర్వహించిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీల్లో భాగంగా వచ్చిన ఫిర్యాదులు, సమస్యలపై విచారించారు. ఈ సభలకు ఎపిఓ గిరిబాబు, డిఆర్ఎం శ్రీకాంత్, ఎస్ఆర్ఎం కూనయ్య, క్షేత్రసహాయకులు, తెలుగుదేశం ప్రజా ప్రతినిధులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## అడవిని తలపిస్తున్న పోలీస్ క్వార్టర్స్

**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరు పేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే పోలీసులకు 6 దశాబ్దాల కాలంలో పట్టణ ప్రాంతం లో పోలీస్ క్వార్టర్స్‌ను ఏర్పాటు చేశారు అయితే ఆ యొక్క క్వార్టర్స్ పాడు పడిపోయింది. దానికి తోడు జిల్లా పోలీస్ మంత్రాంగం కూడ ఈ క్వార్టర్స్‌ను పట్టించు కున్న పాపాన పోలేదు దీంతో పోలీసులు తనిఖీలలో పట్టు బడ్డవాహనాలను అక్కడ భద్రపరి చిన రికవరీ వాహనాలు సైతం తుప్పి పట్టి వాహనాలపైన పెరిగిన చెట్లు పట్టించు కున్న నాదుడే లేక పోవడంతో అడవిని తల పిస్తున్న పోలీస్ క్వార్టర్స్ పట్టణ నడి బొడ్డులో ఉన్న పోలీస్ క్వార్టర్స్ సమీపంలో పారిశుధ్యం లోపించడంతో అద్వానంగ ఉంది. దీంతో చుట్టు ప్రక్కల నివాసాలు ఉన్న వారు రాత్రి సమయాల్లో ఇక్కడ పాములు తిరుగుతున్నాయి. చుట్టు పక్కల వారు బయ బ్రాంతులకు గురేతున్నారు ఈ క్వార్టర్స్‌కు ఎదురుగా ప్రభుత్వ హాస్టల్‌లో ఉన్న పిల్లలు కూడ ఉన్నారు ఇప్పటికైన జిల్లా పోలీస్ అధికారులు స్పందించి ఈ చెట్లును తొలిగించి ప్రజలకు ఉప యోగ పడి విధంగా చూడాలని పట్టణ ప్రజలు కోరుకొంటున్నారు.



## కార్గిల్ అమర వీరులకు విద్యార్థులు నివాళి

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండలం టీ.సదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 25 వ కార్గిల్ విజయోత్సవ ఉత్సవాలను పురస్కరించుకుని అమరవీరుల కు శుక్రవారం నివాళులు అర్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శు క్రవారం జరిగిన సమావేశంలో విద్యార్థులు కార్గిల్ అమరవీరుల త్యాగాలను స్మరించు కున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మనాభ రాజు మాట్లాడుతూ కార్గిల్‌ను విడిపించుకునే క్రమంలో పాకిస్తాన్‌పై ఓ మినీ యుద్ధమే చేసిన క్రమంలో 490 మంది ఆర్మీ అధికారులు, సైనికులు వీరమరణం పొందారని తెలిపారు. ఆపరేషన్ విజయ్‌లో భాగంగా టైగర్ హిల్‌ను 1999 జులై 26వ తేదీన కార్గిల్ పాక్ చెర నుంచి విముక్తి కల్పించి తిరిగి స్వాధీనం చేసుకునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానపాధ్యాయులు పద్మనాభ రాజు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.



## రాయితీపై పశుగ్రాస విత్తనాలు సరఫరా-ఏడి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాయితీపై పశుగ్రాస విత్తనాలను సరఫరా చేయనున్నట్లు వెదురుకుప్పం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ రూప సుందరి శు క్రవారం తెలిపారు. మండలంలోని రైతులకు 75 శాతం మూడు వేల కేజీల జొన్నలు మరియు 15 00 వందల కేజీల మొక్కజొన్నలు సరఫరా చేయనున్నట్లు ఆమె తెలిపారు. మొక్కజొన్నలు మార్కెట్ రేటు ప్రకారం కేజీ జొన్నలు 92 రూపాయలు కాగా 75 శాతం సబ్సిడీతో 23 రూపాయలకే లభిస్తుందని, అదేవిధంగా కేజీ మొక్కజొన్నలు 68 రూపాయలు కాగా 75 శాతం సబ్సిడీతో 17 రూపాయలకే అందించడం జరుగుతుందని తెలిపారు. కావలసిన రైతులు పచ్చికాపలం పశువైద్యశాల, తిరుమలయ్య పల్లి పశువైద్యశాలకు వెళ్లి తీసుకోవలసి ఉంటుందని తెలియజేశారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార కార్డు మరియు భూమి పట్టా పాస్ బుక్కు తీసుకురావాలని రైతులను కోరారు.

# జగన్ క్రిమినల్ బుద్ధులను మార్చుకో

**రాష్ట్ర పరువును ఢిల్లీలో తీయడం సిగ్గుచేటు**
**దమ్ముంటే ఢిల్లీ ఆరోపణలకు రుజువులు చూపించు**
**టీడీపీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా క్రిమినల్, నీచ నికృష్టమైన బుద్దిని మార్చుకొని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకీల సురేంద్ర కుమార్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఢిల్లీలో నిర్వహించిన ధర్నాపై సురేంద్ర కుమార్ తెలుగుదేశం పార్టీ ఆధ్వ ర్యంలో విరుచుకుపడ్డారు. పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మో హన్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవ మైనదని అందులో ఏ ఒక్కటి నిజం లేదని యావత్ రాష్ట్ర ప్రజలకు కాకుండా దేశ ప్రజలకు కూడా తెలుసు అని అన్నారు. రాష్ట్ర



ప్రజలు అతనికి తగిన గుణపాఠం నేర్పిన అతనిలోని క్రిమినల్ ఆలోచనలు నేటికీ మారలేదు అన్నారు. అతగాడు మతిస్థిమితం పోయి రాష్ట్రంలో కేవలం కొద్ది రోజుల్లోనే 35 హత్యలు 300 ఆత్మహత్యలు, 560 ప్రైవేటు ఆస్తుల ధ్వంసం, 490 ప్రభుత్వాస్తులను ధ్వంసం చేశారని ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అతను ఆరోపిస్తున్న వాటిలో ఏ ఒక్కటైనా దమ్ము ధైర్యం ఉంటే రాష్ట్రానికి వచ్చి నిరూపించగలవా అని సవాల్ విసిరారు. ఐదు సంవత్సరాల పాటు రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగించిన జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేవలం 45 రోజుల్లోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నిటిని అమలు పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. అంతేకాకుండా అమలు సైతం చేస్తున్నారని దీనిని కళ్ళు పెట్టి జగన్మోహన్ రెడ్డి చూడాలన్నారు. తమ నేత చంద్రబాబు నాయుడు అతను చేసిన అరాచకాలపై అవినీతి అక్రమాలపై శ్వేతపత్రం విడుదల చేశారని దానికి ధైర్యంగా దమ్మున్న వ్యక్తిగా అసెంబ్లీలోకి వచ్చి జవాబు ఇవ్వలేని జగన్మోహన్ రెడ్డి ఇలా సిగ్గుమాలిన పనులకు పాల్పడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా తగిన బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోహన్ రాజ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరం ఉంటుందా... ఊడుతుందా?

**నేడే మండల సర్వసభ్య సమావేశం**

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అధికారం మార్పు జరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారాన్ని చేపట్టడంతో వైసిపి ఎంపీటీసీల్లో గుబులు పుట్టిస్తోంది. ఎక్కువమంది వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ వైపు గోడ దూకే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వెదురుకుప్పం ఎంపీపీ పీఠం దక్కించు కున్న వైసిపి నేడు జరగనున్న మండల సర్వసభ్య సమావేశంలో కోరం తో కూడిన సభ జరుగుతుందా లేక కోరం లేక వాయిదా పడుతుందా అన్న సందేహాలు ఎక్కువమంది వైసీపీ ఎంపీటీసీల్లో చర్చ మొదలైంది. వివరాల్లోకి వెళితే... వెదురుకుప్పం మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 13 ఎంపీటీసీ స్థానాలకు గతంలో జరిగిన ఎన్నికల్లో వైసిపి 12 ఎంపీటీసీ స్థానాలు గెలుచుకుని ఎంపీపీ పీఠాన్ని కైవసం చేసుకుంది. ఒక్క వెదురుకుప్పం ఎంపీటీసీ స్థానం తెలుగుదేశం పార్టీ తరఫున నామినేషన్ వేసినప్పటికీ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు యూటర్న్ తీసుకోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి వైసిపి అభ్యర్థి పై విజయం సాధించారు. 12 మంది ఎంపీటీసీలతో అప్పటి మాజీ డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు ఎంపీపీ గా నాగరాణి ఎంపీపీ పిఠాన్ని అధిరోహించారు. కానీ రాష్ట్రంలో మార్పులు చోటుచేసుకుని తెలుగుదేశం పార్టీ అధికారాన్ని చేపట్టడంతో తొలిసారిగా శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు సమావేశానికి కొంతమంది ఎంపీటీసీలు హాజరు కాకుండా దుమ్మా కొట్టాలని చర్చించుకుంటున్నట్లు తెలిసింది. ఎంపీపీ ప్రజలకు అందుబాటులో ఉండరని, తెలుగుదేశం ప్రభుత్వం లో తమ కార్యకర్తలను, ఎంపీటీసీలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలంటే అందు బాటులో ఉన్న ఎంపీపీని ఎన్నుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి దృష్టికి తీసుకుని వెళ్లి విషయాన్ని సమగ్రంగా వివరించాలని కొంతమంది ఎంపీటీసీలు సన్నద్ధమవుతున్నట్లు తెలియ వచ్చింది. వెదురుకుప్పం ఎంపీపీ స్థానం ఓసి మహిళకు చెందడంతో నల్లవెంగనపల్లి ఎంపీటీసీ, బ్రాహ్మణపల్లి ఎంపీటీసీలు ఎంపీపీ పదవిని ఆశిస్తున్నట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలిసింది. ఎంపీపీ పదవీచితుదుని చేయాలంటే మూడు సమావేశాలకు ఎంపీటీసీలు, దుమ్మా కొట్టి కోరం లేకుండా చేయాల్సి ఉంటుంది. ఇదే పందాను తెరపైకి తేవాలన్న నిర్ణయానికి కొంత ంది ఎంపీటీసీలు ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా శనివారం జరిగే మండల సర్వసభ్య సమావేశం పూర్తిస్థాయి కోరం తో జరుగుతుందా లేక కోరం లేకుండా వాయిదా పడుతుందా వేచి చూడాల్సిందే.

# కార్గిల్ యుద్ధం అమర వీరులకు ఘనంగా నివాళులు

**జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కార్గిల్ యుద్ధం లో దేశంకోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు స్మరించుకుంటూ వారికి నివాళు లర్పిస్తూ దివస్ 25వ వార్షికోత్సవాన్ని శ్రీకాళహస్తి పట్టణం కార్గిల్ సెంటర్ లో మాజీ సైనికుడు పులి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనర్ రమేష్ బాబు పాల్గొ న్నారు. పాఠశాల విద్యార్థులతో మాజీ సైనికులతో కలసి దేశ రక్షణకై ప్రాణాల ర్పించిన వీర జవాన్లకు నివాళులు అర్పించారు. పురపాలక సంఘం కమిషనర్ రమేష్ బాబు. మాజీ సైనికుడు పులిశ్రీకాంత్ దేశ రక్షణకై పోరాడిన మాజీ సైనికులను ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలను, పెన్నులను పంపిణీ చేశారు, కార్గిల్ యుద్ధం నందు భారతదేశ భూ రక్షణకై తమ ప్రాణాలను సైతం విడనాడిన అమరవీరులైన



వీరజవాన్లకు వారు ఘన నివాళులు అర్పించారు. మాజీ సైనికుడు పులి శ్రీకాంత్ . కమిషనర్ రమేష్ బాబు కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న జవాన్ వెంకటేశ్వరరావు మాట్లా డుతూ భారతదేశ చరిత్రలో ఈ రోజుకి గొప్ప ప్రాముఖ్యత ఉందని.1999న పాకిస్తాన్ సైన్యం ఆక్రమించిన పర్వత శిఖరాలను స్వాధీనం చేసుకోవడంలో భారత సైనికులు సాధించిన విజయానికి గుర్తుగా ఆపరేషన్ విజయ్‌లో భాగమైన సైనికుల గర్వం పరాక్రమాన్ని తిరిగి నింపేందుకు కార్గిల్ దివస్‌ను జూలై 26న జరుపుకుంటామని కార్గిల్ యుద్ధం జరిగి నేటికి 25 సంవత్సరాలు. అవుతుందని, లడఖ్‌లోని కార్గిల్‌లో దాదాపు 60 రోజుల పాటు ఈ సాయుధ పోరా టం కొనసాగింది. ఈ యుద్ధంలో దేశం 500 మందికి పైగా సైనికుల ను కోల్పోయింది. యుద్ధంలో అమరులైన భారత సైనికులకు ఈ రోజున దేశమంతట ఘనంగా నివాళులర్పింస్తున్నామ న్నారు, భారత సైన్యం యొక్క గొప్పతనాన్ని శౌర్యం త్యాగానికి కార్గిల్ యుద్ధమే నిదర్శనమ న్నారు. కార్గిల్ యుద్ధ వీరుల వారసత్వాన్ని ఎప్పటికీ మరచిపోలేమని భరోసా ఇస్తూ దేశం మొత్తం ఏకతాటిపైకి వచ్చి వీర జవాన్లకు నివాళులర్పిస్తున్నామన్నారు, కార్గిల్ విజయం యొక్క ప్రాముఖ్యతను యుద్ధాన్ని ఆవిష్కరించిన సంఘటనలను ప్రతిబింబిద్దామని, భారతదేశ సరిహద్దుల ను రక్షించడానికి దేశ ప్రజల రక్షణకై తమ ప్రాణాలను త్యాగం చేసిన వీర జవాన్లే. భారత సైనికులకు ఆదర్శమన్నారు.

## రక్త నిధి కేంద్రానికి జిందాల్ వితరణ అభినందనీయం

### కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో కొత్తగా ఏర్పాటైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రానికి జిందాల్ పవర్ లిమిటెడ్, సింహపురి యూనిట్ కార్పొరేట్ సామాజిక బాధ్యతగా రూ. 12 లక్షల విలువైన రక్త నిధి పరికరాలు, వితరణ చేయడం ఎంతో అభినందనీయం అని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిందాల్ పవర్ లిమిటెడ్, సింహపురి యూనిట్ హెడ్ కె.శ్రీనివాస రావు, జోబిన్ మ్యాథ్యూస్ సీఎస్ఆర్ హెడ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రానికి సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ. 12 లక్షల విలువైన రక్త నిధి పరికరాలు, ఎయిర్ కండీషనర్లు కంప్యూటర్ విత్ ప్రింటర్ వంటివి జిల్లా కలెక్టర్, ఐఆర్సీఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు డా.ఎస్.వెంకటేశ్వర్ చేతుల మీదుగా రెడ్ క్రాస్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లైసెన్సింగ్ అధికారి ఖలీల్, ఐఆర్సీఎస్ తిరుపతి జిల్లా బ్రాంచ్ వైస్ చైర్మన్ బి శ్రీకాంత్ రెడ్డి, సెక్రటరీ డాక్టర్ జి ప్రతీత్, మేనేజింగ్ కమిటీ సభ్యులు శివకుమార్, సుధీర్, గుణశేఖర్ శాశ్వత సభ్యులు రత్న ప్రభ, వై ఆర్ సి స్టూడెంట్స్ పాల్గొన్నారు.



## కుప్ప ప్రజల నుండి వినతుల వెల్లువ

**4రోజుల్లో వచ్చిన 977 వినతులు**

**అత్యధిక భాగం భూ సమస్యలకు సంబంధించినవే**

**ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన నారా భువనేశ్వరి**

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి 4రోజుల పర్యటన బిజీబిజీగా గడిచింది. బెంగళూరు విమానాశ్రయం నుండి రోడ్డు మార్గంలో వచ్చిన భువనేశ్వరికి కర్ణాటక, ఏపీ సరిహద్దు వద్ద పార్టీ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలకడంతో ప్రారంభమైన పర్యటన ఆద్యంతం ఓ పండుగ వాతావరణంలో సాగింది. మొదటి రోజు గుడిపల్లి మండలం కమ్మగుట్ట పల్లి, కంచిబందార్లపల్లి, గుత్తార్లపల్లి, కోట పల్లి గ్రామాల్లో భువనేశ్వరి పర్యటించారు. ప్రజల నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను భువనేశ్వరి స్వీకరించారు. తొలిరోజు పర్యటనలో భువనేశ్వరికి 202 వినతులు వచ్చాయి. రెండవరోజు కుప్పం రూరల్ మండలం, ఎన్.కొత్తపల్లి, నడుమూరు, పైపాళ్యం, ఉర్ల ఓబనపల్లి, గుండ్లనాయనపల్లి గ్రామాల్లో భువనేశ్వరి పర్యటించారు. రెండవ రోజు పర్యటనలో 310 వినతులు వచ్చాయి. మూడవ రోజు శాంతిపురం మండలం, సోమాపురం, కర్ల గట్ట, బొడుగుమాకులపల్లి అదేవిధంగా రామకుప్పం మండలం, ఆవులకుప్పం, నారాయణపురంతండా, ఆరిమానిపెంట, వీర్నమల గ్రామాల్లో పర్యటించారు. మూడవ రోజు పర్యటనలో 345 వినతి పత్రాలు వచ్చాయి. నాల్గవ రోజు కుప్పం టౌన్‌లో పర్యటించారు. టౌన్ ప్రజలు తమ సమస్యలపై భువనేశ్వరికి వినతి పత్రాలు అందించారు. భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో 4రోజుల పర్యటనలో వచ్చిన వినతులతో కలిపి రమారమి 977 వినతులు వచ్చాయి. వీటిని శాఖల వారీగా విభజించి, ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత శాఖ అధికారులకు పంపించి సత్వర పరిష్కారానికి భువనేశ్వరి కోరనున్నారు. 877 వినతుల్లో అత్యధిక భాగం భూ సమస్యలు, జగన్ పాలనలో రద్దు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించినవే ఎక్కువగా ఉండడం గమనార్హం. భువనేశ్వరి పర్యటించిన ప్రతి గ్రామంలోనూ వైసీపీ పాలనలో చోటుచేసుకున్న భూ సమస్యలు, సంక్షేమ పథకాలు నిలిపేసిన వేధింపులు వినతుల రూపంలో భువనేశ్వరికి అందాయి. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని భువనేశ్వరి అర్జీదారులకు భరోసా కల్పించారు.



## 4 నుంచి సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆగస్టు 4 నుంచి 12వ తేదీ వరకు 'సప్త జ్యోతిర్లింగ దివ్యదర్శన్ యాత్ర' ప్రారంభం కానుందని జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి రైల్వే స్టేషన్ ఏరియా మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు. ఐఆర్‌సీటీసీ భారతీయ రైల్వే అనుబంధ సంస్థ 'భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు - సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర కు ప్రత్యేక రైలు నడుపుతున్నారు. ఈయాత్ర అరుణాచలం, కన్యాకుమారి, మధురై, రామేశ్వరం, తంజావూరు, తిరుచ్చి, త్రివేంద్రం వంటి 7 క్షేత్రాలను సందర్శించనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 4 నుంచి 12వ తేదీ మధ్యాహ్నం వరకు యాత్ర ఉంటుందన్నారు. యాత్రా సమయంలో ఉదయం టీ, టిఫిన్,



మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందించనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు- రేణిగుంట మీదుగా యాత్ర కొన సాగుతుందన్నారు.

ఈ యాత్రలో రైలు టికెట్లు స్లీపర్ క్లాస్ రూ. 14,250, 3ఏసీ రూ. 21,900, 2ఏసీ రూ. 28,450 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎల్‌టీసీ (సెలవు ప్రయాణ భత్యం) సౌకర్యాన్ని విని యోగించుకోవచ్చన్నారు. స్లీపర్ క్లాస్ వారికి రాత్రి బస నాన్ ఏసీ గదులు కేటాయించడంతోపాటు ఒక్కో గదికి ముగ్గురు లేదా నలుగురు ఉండాల్సి ఉంటుందన్నారు. వీరికి రైలుప్రయాణంలోనూ నాన్ ఏసీ ఉంటుందని తెలిపారు. 3ఏసీ బుకింగ్ వారికి రాత్రి బస చేయడానికి ఏసీ గదుల సౌకర్యం ఉంటుందని.. బడ్జెట్ హోటల్‌లో నాన్ ఏసీ గదుల సౌకర్యం ఉంటుందని.. రైలు ప్రయాణం సైతం నాన్ ఏసీ ఉంటుందన్నారు. 2ఏసీ బుకింగ్ చేసుకున్న వారికి గదుల సౌకర్యంతోపాటు పూర్తిగా ఏసీ ప్రయాణం ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు ఐఆర్‌సీటీసీ కార్యాలయం, మూడో అంతస్తు, రైల్వే రిజర్వేషన్ కాంప్లెక్స్‌లో గాని, పవన్‌కుమార్ 8287932313, యేసయ్య 9281495853 నంబర్లను సంప్రదించాలని కోరారు. అలాగే ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ సంప్రదించవచ్చని మేనేజర్ వేణుగోపాల్ తెలిపారు.

## కార్గిల్ విజయానికి 25 ఏళ్లు

**యుద్ధవీరుల త్యాగాలను స్మరించుకుందాం**

**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**అమరవీరులకు ఘన నివాళులర్పించిన చిత్తూరు ఎంపీ**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కార్గిల్ విజయానికి 25 ఏళ్లు ఈ నేపథ్యంలో భారతావని 25వ వార్షిక కార్గిల్ విజయ్ దివస్ పేరుతో అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటోంది. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అమరవీరులకు ఘన నివాళులర్పించారు. పాకిస్థాన్ పై భారత్ విజయాన్ని ప్రతిబింబిద్దాం..యుద్ధవీరుల త్యాగాలను స్మరించుకుందాం! అంటూ ఆయన నినదించారు. అంతేకాకుండా కార్గిల్ యుద్ధ నేపథ్యాన్ని గుర్తు చేశారు. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్ ను జరుపుకుంటోందని చెప్పిన చిత్తూరు ఎంపీ ప్రసాదరావు భారత సాయుధ బలగాల ధైర్య సాహసాలకు, ధైర్యానికి, త్యాగాలకు యావత్ భారత్ నివాళులర్పిస్తోంన్నారు. అయితే.. ఈ కార్గిల్ విజయ్ దివస్ 2024 ప్రత్యేకమైనదన్నారు. ఎందుకంటే ఈ ఏడాది మనం జరుపుకునే కార్గిల్ విజయ్ దివాస్ 25వ వార్షికోత్సవాన్ని సూచిస్తోందని తెలియజేశారు.



జమ్మూ, కాశ్మీర్‌లోని కార్గిల్ జిల్లాలో భారత నియంత్రణలో ఉన్న భూభాగంలోకి పాకిస్తానీ దళాల చొరబాటు కార్గిల్ యుద్ధాన్ని తీవ్రతరం చేసిన 1999 వేసవి రోజులవి అని గుర్తు చేశారు. శత్రు దళాల దాడికి ప్రతీకారంగా, చొరబాటుదారులను వెనక్కి నెట్టి, వ్యూహాత్మక స్థానాలను తిరిగి పొందేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్ ' ప్రారంభించిందన్నారు. దాదాపు 3 నెలల యుద్ధం తర్వాత జూలై 26, 1999 నాటికి భారత బలగాలు కార్గిల్ సెక్టార్ నుండి చొరబాటుదారులను విజయవంతంగా తరిమికొట్టాయని చెప్పారు. కార్గిల్‌ను విడిపించుకునే క్రమంలో పాకిస్తాన్‌పై భారత్ ఓ మినీ యుద్ధమే చేసిందన్నారు. ఈ క్రమంలో 490 మంది ఆర్మీ అధికారులు, సైనికులు వీరమరణం పొందారని ఆయన అన్నారు. ఇందులో కెప్టెన్ విక్రమ్ బత్రా కథ ధైర్యం మరియు దేశభక్తికి చిహ్నంగా కనిపిస్తుందని కెప్టెన్ సేవలను ఆయన సందర్భంగా కొనియాడారు. అప్పటి నుండి మన సైనికుల త్యాగాలను పురస్కరించుకుని భారతదేశం ఈ కార్యక్రమాన్ని 'కార్గిల్ విజయ్ దివస్'గా జరుపుకుంటోందన్నారు.

భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య 1971లో పెద్ద యుద్ధం జరిగిందనీ,. బంగ్లాదేశ్‌లో నుంచి పాకిస్తాన్ సైన్యాన్ని తరిమి కొట్టేందుకు భారతదేశం సహాయం చేసిందని ఆయన తెలిపారు. ఈ యుద్ధం తరువాత బంగ్లాదేశ్ ప్రత్యేక దేశంగా ఏర్పడిందని,. ఈ యుద్ధం ముగిసినా సియాచిన్ హిమ పర్వతాలు ఇరువైపుల పాకిస్తాన్, భారత్ సైన్యాలు తమ స్థావరాలు ఏర్పాటు చేసుకున్నాయని గుర్తు చేశారు. 1998లో రెండు దేశాలు న్యూక్లియర్ పరీక్షలు చేయడంతో ఇరు దేశాల మధ్య శత్రుత్వం తారాస్థాయికి చేరిందనీ, ఆ తరువాత శత్రుత్వాన్ని తగ్గించడానికి 1999 ఫిబ్రవరిలో రెండు దేశాల ప్రభుత్వాలు లాహోర్ డిక్లరేషన్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయన్నారు. ఈ ఒప్పందం ప్రకారం. శాంతియుతంగా కాశ్మీర్ సమస్యకు పరిష్కారం చేసేందుకు చిత్తూరు ఎంపీ ప్రసాద్ రావు వివరించారు.

## రేణిగుంట తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి

### - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**రేణిగుంట, మేజర్ న్యూస్:** గడిచిన రెండేళ్లుగా రేణిగుంట పట్టణ ప్రాంత ప్రజలు నీటి సమస్యతో కొట్టు మిట్టాడటం తో ప్రజల దాహం తీర్చేందుకు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సాధిస్తూ పరిష్కారం మార్గానికి ముందడుగు వేశారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలు పడుతున్న నీటి ఇబ్బందులను స్వయంగా చూసిన ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్య శాశ్వతంగా పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ కట్టుబడి తెలుగుగంగ నీటిని రేణిగుంటకు విడుదల శుక్రవారం శ్రీకాళహస్తి నుండి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రేణిగుంట టిడిపి నాయకులు మాట్లాడుతూ గతంలో అప్పటి ఎమ్మెల్యే, మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుని సుమారు 30 కోట్ల రూపాయలతో తెలుగంగ పైప్ లైన్ ఏర్పాటు చేశారు. నేడు ఆయన పరిపాలన అనుసరిస్తూ ఆ తండ్రికి తగ్గ తనయుడుగా బొజ్జల సుధీర్ రెడ్డి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు వదల నిర్వహించిన ట్రెయిల్స్ ఎంపీడీవో విష్ణు చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మూన్ చంద్రారెడ్డి, పట్టణాధ్యక్షుడు మహబూబాషా, క్లస్టర్ ఇంచార్జ్ డి పుష్ప నాదం, కన్నన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కార్గిల్ వీరుల త్యాగాలు మర్చిపోలేనివి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** కార్గిల్ వీరుల త్యాగాలు మరువలేనివని భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ సెమినార్ నిర్వహించారు. భారతీయ జనతా యువ మోర్చా గూడూరు రెండో పట్నం లోని విద్యాలయ కళాశాలలో సెమినార్ నిర్వహించడం జరిగింది. బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ 1999లో కార్గిల్ యుద్ధంలో 527 మంది వీర సైనికులు అమరులై దేశం కోసం త్యాగం చేశారని అలాంటి వారిని స్మరించుకోవడం మన బాధ్యతని ఆయన అన్నారు. కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి 25 సంవత్సరాలు పూర్తయిందని ఆయన అన్నారు. గోగినేని పురం లో ఉన్న ఆదిశంకర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కూడ కార్గిల్ విజయ దివస్ నిర్వహించారు. అనంతరం వీర జవాన్ల యొక్క స్మారక చిహ్నానికి పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద కోచింగ్ సెంటర్ కన్వీనర్ మల్లికార్జున, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.5 కోట్లు విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తెనాలికి చెందిన సత్య శ్రీనివాస్ (నేషనల్ స్టీల్స్, సిఎఫ్ఓ) ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.5 కోట్లు విరాళం అందించారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం చెక్కును దాత టిటిడి ఈఓ జె.శ్యామల రావుకు అందజేశారు.

## గంగమ్మతల్లిని దర్శించుకున్న నారా భువనేశ్వరి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలోని ప్రసన్న తిరుపతి గంగమ్మ తల్లిని నారా భువనేశ్వరమ్మ దర్శనం చేసుకున్నారు. ఆలయానికి వెళ్లిన నారా భువనేశ్వరిని పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. గంగమ్మతల్లి దర్శనం అనంతరం హారతి, తీర్థ, ప్రసాదాలు అందించారు. అమ్మవారి



## ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడం పట్ల తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఎన్డీఏ ప్రభుత్వానికి సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.

## చంద్రబాబుతో బొజ్జల రంగినేని



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని క్యాంప్ ఆఫీసులో బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ మాజీ యార్డ్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో పూజలు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చ నలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలసముద్రం మండలంలో జాబ్ మేళా

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** పాలసముద్రం మండలంలో రేవా రెస్టారెంట్ శనివారం ఉదయం 9 గంటల నుంచి అమర్ రాజా గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు. యువతీ యువకులు ఇంటర్మీడియట్, పాస్ ఆర్ ఫైల్, ఐటిఐ చేసినవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కార్గిల్ విజయోత్సవ మోటార్ సైకిల్ ర్యాలీ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎన్జీవో కార్యాలయం వద్ద నుండి కార్గిల్ విజయోత్సవ మోటార్ సైకిల్ ర్యాలీని ఆర్డీవో మనోజ్ రెడ్డి, పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఎఫ్ఆర్ఓ శివన్న, ఆకులు గజేంద్రప్రసాద్, కృష్ణమూర్తి రెడ్డి, చెంచు రెడ్డి,రమణ, శ్రీపురం సీతారామయ్య, జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీ ముఖ్య ఉద్దేశం కార్గిల్ అమరవీరులకి జోహార్లు తెలియజేయడం. ఆయుద్ధంలో వీరోచితంగా పోరాడి మన భారతదేశానికి అఖండ విజయం సంపా దించి పెట్టిన భారతవీర జవానులకి జేజేలు తెలపడానికి పలమనేరు నుండి చిత్తూరు కొత్త బస్టాండ్ దగ్గర గల అమర జవాను స్థూపం వద్ద అమర జవాన్లకు నివాళు లర్పించి రావడం జరిగింది. భారతదేశంలో ఇప్పుడున్న యువతకి నా దేశం భావన లేదు, వారికి ముఖ్య భావన సంపాదన మాత్రమే. 10వ తరగతి తరువాత వారిని ఏటీఎం



మిషన్ లాగా తల్లిదండ్రులు చూస్తున్నారు. కాబట్టి వారికి దేశం మీద ఎలాంటి గౌరవభక్తి భావాలు లేవు. కావున ఈ ర్యాలీ ద్వారా అలాంటి యువతకి దేశభక్తిని పెంపొందించే సూచనలు చేయడం కొరకే ఈ కార్యక్రమం జరపడం జరిగింది. అంతే కాకుండా మన దేశం సుభిక్షంగా ఉండా లంటే ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే భారతదేశంలో ఉన్న యువతని సుమారు 17, 18 ఏళ్ల వయసు కలిగిన యువతని తప్పకుండా సైన్యంలో రెండు సంవత్సరాలు ట్రైనింగ్ ఇచ్చి తర్వాత కొంతమందిని మిలిటరీలో తీసుకోవచ్చు, కొంతమందిని రెవెన్యూ డిపార్ట్మెంట్లో తీసుకోవచ్చు, కొంత మందిని టీచర్లుగా తీసుకోవచ్చు, రైల్వేలు తీసుకోవచ్చు, టెలిఫోన్ డిపార్ట్మెంట్లో తీసు కోవచ్చు, ప్రైవేటు కంపెనీలో కూడా తీసు కోవచ్చు, దీనికంటే ముఖ్యంగా ఈ రెండు సంవత్సరాల మిలిటరీ ట్రైనింగ్ అయిన వారిని మాత్రమే రాజకీయాల్లోకి తీసుకోవా లని అప్పుడే భారత దేశంలో నా దేశం అని గర్వంగా కార్యక్రమాలు చేస్తారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారతదేశ గౌరవ మర్యాదలను కాపాడుతున్నారు. మిలిటరీ వారికి ధైర్య సాహసాలు నూరిపోస్తున్నారు. శత్రువు ఒక తూట పేల్చితే నువ్వు 100 తూటాలు పేల్చు నీ వెనకాల నేను ఉన్నాను. అని ధైర్యం చెబుతున్నారు. ఇలాంటి ప్రధాన మంత్రి అండదండలలో పనిచేయడానికి ఎవరైనా ముందుకొస్తారు. పై కార్యక్రమాలు కూడా ఆలోచించి దేశాభివృద్ధికి దోహదపడ గలరని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆలోచించి నిర్ణయం తీసుకుంటే దేశాభివృద్ధి ఆర్థిక అభివృద్ధి జరుగుతాయని నా అభిప్రాయం దయచేసి ఆలోచించగలరని ఆశిస్తున్నాను.

## జీలపాటూరులో రోజ్ వార్ దివాస్

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని జీలపాటూరు గ్రామ పంచాయతీలోని దొడ్డవారి మిట్ట గ్రామం నందు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టిన రోజ్ వార్ దివాస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బేర్ ఫుట్ టెక్నీషియన్ సంక్రాంతి వెంకటేశ్వర్లు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులకు హాజరు కావాలని,పనికి వచ్చే ప్రతి ఒక్కరు రోజుకి సరాసరి వేతనం 300 రూపాయలు వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఉపాధి హామీ కూలీలకు తెలిపారు. ముఖ్యంగా రైతులకు ఉపయోగపడే హార్టికల్చర్, పంట కాలవలు, వరవ కాలువలు పని చేసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు గుండాల సుబ్రహ్మణ్యం, మేట్లు,ఉపాధి హామీ వేతన దారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## మహిళలు, బాలలు నూతన చట్టాలపై అవగాహన




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యం లో భారతీయ న్యాయ సంహిత వంద రోజుల అవగాహన కార్యక్రమాన్ని తొట్టంబేడు మండల పరిధిలో ఐసిడిఎస్ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలందరికీ సిడిపిఓ బి శాంతి దుర్గ. తొట్టంబేడు ప్రజా పరిషత్ అధికారి ఐజాక్ ప్రవీణ్. ఈవోపీఆర్డి కరుణాకర్ రెడ్డి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత 2023లో భాగంగా మహిళలపై బాలలపై వచ్చిన నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. లైంగిక నేరాలు స్త్రీలపై బలవంతంగా దాడి వివాహాలకు సంబంధించిన చట్టాలు, గర్భస్రావా నికి సంబంధించిన చట్టాలు, పిల్లలపై నేరాలు సంబంధించి నూతన చట్టాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో నూతన చట్టాలపై అవగాహన కల్పించాలని శ్రీకాళహస్తి. తొట్టంబేడు సిడిపిఓ బి శాంతి దుర్గ తెలియజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ మహిళ పిల్లల హక్కుల గురించి గ్రామాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్ర మంలో తొట్టంబేడు. శ్రీకాళహస్తి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మితాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మితాహారంతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని డాక్టర్ వెంకయ్యబాబు తెలిపారు. టాటా ట్రస్ట్ వారి సహకారంతో రాస్ మహిళా పొదుపు సంఘాల సౌకర్యార్థం జీవకోనలోని రాస్ కార్యాలయంలో మహిళలకు శుక్రవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్యశిబిరాన్ని ప్రారంభించి ప్రసంగిం చారు. రాస్ సంస్థ ప్రత్యేకించి మహిళలను మొదటి ప్రాధాన్యంగా గుర్తించి టాటా ట్రస్ట్ సౌజన్యంతో గత మూడు ఏళ్లుగా ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ ప్రతినిధి హేమంత్కుమార్ మాట్లాడుతూ బరువు తగ్గడం, జ్వరం రావడం, దగ్గు, నిరంతరం తలనొప్పి, మూత్రనాళంలో రక్తం రావడం, నీరసంగా ఉండడం వంటి కారణాలు వస్తున్నప్పుడు డాక్టర్ను సంప్రదించి వారి సలహాలు, సూచనలు మేరకు మందులు వాడాలన్నారు. అనంతరం సుమారు 150 మంది మహిళలకు బీపీ, షుగర్, హెపటైటిస్, నోరు, రొమ్ము, గర్భసంచి సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ అసుపత్రి సిబ్బందితో పాటు రాస్ ప్రతినిధులు నాగేశ్వర్, శ్రీదేవి, వేదాచలం, భ్రమరాంబ, క్లస్టర్ లీడర్లు మునిలక్ష్మి, పార్వతి, విశ్వనాథ్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.



## వైభవంగా శుక్రవారం పూజ



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: చవటకుంట శ్రీకృష్ణ ద్రౌపది ధర్మరాజుల ఆలయంలో శుక్రవారం పూజ అత్యంత వైభవంగా జరిగింది. ద్రౌపది అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. బండి నరసింహారెడ్డి అన్నపూర్ణాలు ఉభయ దారులుగా వ్యవహరించి అభిషేక పూజలు చేశారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## బాలికల చదువుకు అంగన్వాడీ వర్కర్ల మద్దతు



తొట్టంబేడు, మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా జరుగుతున్న పూరీ పథాయి దేశ్ కి భళాయి కార్యక్రమంలో భాగంగా ప్రగతి సంస్థ తొట్టంబేడు యం పి డి ఓ కార్యాలయంలో జరిగిన అంగన్వాడీ వర్కర్ల సెక్టార్ మీటింగ్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాలకు సంబందించిన అంగన్వాడీ వర్కర్లు 150 మంది హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో బాగంగా యం పి డి వో ఐజార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలకు చదువు ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్క అమ్మాయి ఇంటర్ వరకు చదివి, పైచదువులకు వెళ్లాలని, అప్పుడే దేశం అభివృద్ధి చెందినట్టు అని తెలిపారు. ఇ వో పి ఆర్ డి తనుజాక్షి మాట్లాడుతూ ఎక్కడైతే ఆడపిల్లలు ఎటువంటి అడ్డు లేకుండా పూర్తి చదువును చదివి ఉద్యోగాలు చేస్తారో, అటువంటి సమాజం ఎప్పుడూ ఆర్థికంగా ముందు ఉంటుందని తెలిపారు. అంగన్వాడీ సూపర్వైసర్లు రాజేశ్వరి, భజావతి, మంజుల అంగన్వాడీలు ఆడపిల్లల చదువును ప్రోత్సహించే క్రమంలో ఎప్పుడూ ముందు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రగతి సిబ్బంది ప్రభాకర్, రామచంద్ర మరియు రెండు మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎస్వీయూ బోధనేతర సంఘం అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణస్వీకారం



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: శ్రీవేంకటేశ్వర బోధనేతర సంఘం జనరల్ బాడీ నూతన కమిటీని ఇటీవల ఎన్నుకున్నారు. ఇందులో 17 మంది ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల ఎన్నికల్లో నిలిచి అధ్యక్ష, కార్యదర్శులుగా గుర్రంకొండ శ్రీధర్, నెల్లూరు సుబ్రహ్మణ్యం గెలుపొందారు. ఈ మేరకు ఎస్వీయూ సెనేట్ హాల్లో బోధనేతర సంఘం అధ్యక్ష కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రంకొండ శ్రీధర్, నెల్లూరు సుబ్రహ్మణ్యం లు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో బోధనేతర సంఘం సభ్యుల సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. వర్సిటీ అభివృద్ధికి బోధన, బోధనేతర సంఘం సభ్యులు, పరిశోధకులు, విద్యార్థులు అందరి సహకారం ఆవశ్యకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్ సింగ్, భాస్కర్ రాయల్, ఎన్ ఎం ఆర్ సంఘం అధ్యక్షులు జగదీష్, జాయింట్ రిజిస్ట్రార్ చంద్రయ్య, బోధినేతర సంఘం సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

## 29న ఎస్ఇబి వేలం పాటును సద్వినియోగం చేసుకోండి



కుప్పం, మేజర్ న్యూస్: కుప్పం ఎస్ఇబి స్టేషన్ పరిధి నందు వివిధ నేరములలో సీజ్ చేయబడిన వాహనాలకు జూలై 29 వ తేది (సోమవారం) ఉదయం 11.00 లకు బహిరంగ వేలం నిర్వహించ నున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జి.సృజన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం నందు పాల్గొను వారు వారి యొక్క ఆధర్ కార్డ్, పాన్ కార్డ్ జిరాక్స్ లు తీసుకొని 29 వ తేదీ ఉదయం 10.00 లోపల ఎస్.ఇ.బి స్టేషన్ కుప్పం వద్దకు వచ్చి డిపాజిట్ డబ్బులు 5000/- వేల రూ కట్టి ఎంట్రీ పాస్ పొందవలెను అని తెలిపారు. వేలంలో తీసుకున్న వాహనాలకు ఆ రోజే మొత్తం డబ్బును మరియు జీఎస్టి (18%)ను చెల్లించి వాహనాలను తీసుకొని పోవలసిందిగా ఆయన తెలిపారు. గమనిక: డిపాజిట్ కట్టి రసీదు పొందిన వారు మాత్రమే వేలం పాటకు అర్హులు అని తెలిపారు.

# అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయండి

### - మంత్రి నారాయణను కోరిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతి స్మార్ట్ సిటీ నగరంలో అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంత్రిని కోరారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ నారాయణ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా శుక్రవారం అమరావతి సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నారయణకు నియోజకవర్గంలోని సమస్యలపై వినతి పత్రం అందించారు. తిరుపతి నగరంలో జరుగుతున్న స్మార్ట్ సిటీ పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద రావాల్సిన 209.98 కోట్ల రూపాయలను విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయకపోవడంతో కమర్షియల్ ఆపరేషన్స్ సెంటర్ సహా 23పనులు నత్తనడకన సాగుతున్నట్లు ఆయన మంత్రికి వివరించారు.

అలాగే బాలాజీ సాగర్ సామర్థ్యం పెంచి నగరవాసులకు తోడు, శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల దాహార్తి తీర్చాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. ఇటీవల కార్పోరేషన్ లో విలీనమైన శెట్టిపల్లి గ్రామస్థులు, రైతుల భూ పునరావాసంపై స్పెషల్ ఆఫీసర్ ను నియమించి పరిష్కరించాలని ఆయన మంత్రిని కోరారు. మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

## పాలీసెట్-2024స్పాట్ అడ్మిషన్లకు నోటిఫికేషన్ జారీ



పలమనేరు, మేజర్ న్యూస్: 31.07.2024 తేదీన (బుధవారం) పాలీటెక్నిక్ డిప్లొమా కోర్సులలో చేరుటకు పలమనేరు మహిళా పాలిటెక్నిక్ నందు స్పాట్ అడ్మిషన్లు జరుగును.పాలిటెక్నిక్ విద్య పై ఆసక్తి వున్న ప్రతి విద్యార్థిని ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. అర్హతలు:పాలీసెట్-2024 ప్రవేశ పరీక్ష వ్రాసి, అర్హత పొంది చేరని వారు పాలీసెట్-2024 ప్రవేశ పరీక్ష వ్రాసి అర్హత సాధించని వారు మరియు పదవ తరగతి పాసైన విద్యార్థినులు అర్హులు. కావాలసిన సర్టిఫికెట్లు: పాలీసెట్ 2024 హాల్ టికెట్ పాలీసెట్ 2024 ర్యాంక్ కార్డు. 10 క్లాస్ మార్క్స్ కార్డు 10 క్లాస్ టీసీ 5 -4 -10 వ తరగతి వరకు హై స్కూల్ హెడ్ మాస్టర్ జారీ చేసిన స్టడీ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం ఈ డబ్ల్యూ ఎస్ ధృవీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం సీట్లు ఖాళీలు వున్న బ్రాంచ్ లు. డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (డీయి యి యి ) డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ (డీసీ యి )డిప్లొమా ఇన్ కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్(డీసీసీపీ ) ఫీజు వివరములు: స్పాట్ అడ్మిషన్లో సీట్ పొందిన విద్యార్థులు ఓ సీ/బి సీ విద్యార్థులు రూ. 700/- (పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్ష లో అర్హత పొందిన వారికి), రూ.1100/- (పాలీసెట్ -2024 అర్హత సాధించని వారికి) ప్రాసెసింగ్ ఫీజు కూడా చెల్లించ వలసి వుంటుంది. రూ. 4700/- కళాశాల ఫీజు వెంటనే చెల్లించాలి. ఒరిజినల్ సర్టిఫికెట్లు 3 కాపీలు జిరాక్స్ తప్పక తీసుకు రావలెను. కొన్ని సీట్లు మాత్రమే ఉన్నవి. వెంటనే కళాశాల వారిని సంప్రదించండి.స్పాట్ అడ్మిషన్లో సీట్ పొందిన వారికి ఎలాంటి స్కాలర్షిప్ రావు. ఈ విషయంను గమనించ గలరు.మరిన్ని వివరములకు పలమనేరు, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ 9441483742, 9912342059సంప్రదించాలన్నారు.

## నేటి నుంచి టేప్ ఎక్స్పో-2024



తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: ప్లానర్స్ అండ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27, 28వ తేదీలు శని, ఆదివారం రెండు రోజుల పాటు తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో టేప్ ఎక్స్పోర్-2024ను నిర్వహిస్తున్నట్లు ఆ అసోసియేషన్ చైర్మన్, అధ్యక్షుడు కె.వెంకటేష్ బాబు, ప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రెస్లో ఏర్పాట చేసిన విలేకరుల సమావేశంలో టేప్ ఎక్స్పో వివరాలను మీడియాకు వెల్లడించారు. మారుతున్న కాలనికి అనుగుణంగా నిర్మాణ రంగంలో వస్తున్న ఆధునిక టెక్నాలజీ విధానాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులోకి తెచ్చి వారికి అవగాహన కల్పించేలా ప్రతి ఏటా టేప్ ఎక్స్పోను ప్రదర్శించడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం రెండు రోజుల పాటు నిర్వహించే ఈ ఎక్స్పో ప్రదర్శనలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్, మ్యానుఫ్యాక్చర్ కు సంబంధించిన అన్ని రకాల ప్రాపర్టీస్, మేటీరియల్స్, టెక్నాలజీస్, మెషినరీ అండ్ ఎక్విప్మెంట్ ఎగ్జిబిషన్తో పాటు ఎక్స్పర్ట్స్ తో పరిచయం, అవగాహన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక సొంత ఇంటి కలలను నెరవేర్చుకోవడంతో పాటు ఆధునిక విధానంలో ఇంటి నిర్మాణాన్ని సుందరంగా నిర్మితం చేసుకునే వారికి ఈ టేప్ ఎక్స్పో చక్కటి మార్గదర్శకంగా తోడ్పడుతుందని తెలిపారు. ఈ ప్రదర్శనకు విచ్చేసే సందర్శకులకు కూపన్ల ద్వారా గంట గంటకు లక్కీడిప్ ద్వారా ఆకర్షణీయమైన బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి షణ్ముగం, మదన్ గోపాల్, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి దేశభక్తి పెంపొందించుకోవాలి: కేశవులు

కార్వేటినగరం, మేజర్న్యూస్: బాల్య దశ నుండే ప్రతీ విద్యార్థి దేశభక్తి పెంపొందించుకోవాలనిప్రధానోపాధ్యాయులు కేశవులు ఉద్బోధించారు. కార్వేటినగరం మండలం డీ ఎం పురంపంచాయతీలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. భారత్ మాతాజీ జై,వీర్ జవాన్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ గ్రామస్తు ల మధ్య దేశభక్తి పురికొల్పుతూ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయిని హరిత 1999 నాటి కార్గిల్ యుద్ధ వాతావరణాన్ని భారత వీరుల పోరాట స్ఫూర్తిని విజయ గాధని విద్యార్థులకు వివరిస్తూ దేశభక్తి ఇనుమడింపజేసారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమల రాజు,సుబ్ర మణ్యం రెడ్డి, వెంకటరమణయ్య, చిన్నయ్య శెట్టి,సరస్వతి, , విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులకు శిక్షణ కార్యక్రమం

పలమనేరు, మేజర్ న్యూస్: రూరల్ మండలంలోని కురుమాయి రైతు సేవ కేంద్రం నందు వాతావరణ ఆధారిత వ్యవసాయ ప్రకృతి భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వాడకంపై జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు టి. వి నాగపద్మిని, పలమనేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అన్నపూర్ణాదేవి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులు మట్టి నమూనాలుసేకరణ నమూనాల ఫలితాలను అనుసరించి ఎరువుల వాడకం విత్తన శుద్ధి గురించి విషయాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సంధ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కార్గిల్ పోరాటయోధుల త్యాగం చిరస్మరణీయం

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడిన అమరులందరినీ స్మరించు కుందామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో పోరాడిన సైనికులను ఘనంగా సన్మానించి సత్కరించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ పాకిస్థాన్‌కు భారత దేశానికి జరిగిన కార్గిల్ యుద్ధంలో 527 మంది భారత సైనికులు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారని 1363 మంది సైనికులు గాయ పడినారని, గాయపడిన వారిలో ఒకరు వినాయక రెడ్డి జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నరని కలెక్టర్ తెలియజేశారు. ఈ యుద్ధం 1999 సంవత్సరం మే నెల 3 తేదీన ప్రారంభం అయ్యి 1999 సంవత్సరం జూల్కై 26 తేదీ వరకు జరిగిందని ఈ యుద్ధంలో భారత్ సైన్యం పాకిస్థాన్ సైనికులను పాకిస్థాన్ ఆక్రమణకు గురైన భారత్ భూభాగం నుంచి తరిమికొట్టి మన భూభాగంను స్వాధీనం చేసుకుని పాకిస్తాన్ పై తిరుగులేని విజయాన్ని సాధించిందని కలెక్టర్



తెలియజేశారు. 1999 సంవత్సరం జులై నెల 26 తేది కార్గిల్ యుద్ధం ముగిసిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్గిల్ యుద్దంలో పాల్గొన్న మాజీ సైనికులకు ఎనిమిది మందిని,జిల్లా కలెక్టర్ సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి ఆర్. విజయ శంకర్ రెడ్డి, కార్యాలయపు సిబ్బంది, మాజీ సైనికులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## అడిషనల్ ఎస్పీ ఎస్ఈ ఏ.వి.సుబ్బరాజు

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ ఎస్పీ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఏవి సుబ్బరాజు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక ప్రభుత్వ ఐటిఐ కాలేజీ నందు చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఆదేశాల మేరకు మహిళలపై అన్యాయాలు, నివారణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా అడిషనల్ ఎస్పీ ఎస్ ఈ బి సుబ్బరాజు మాట్లాడుతూ మహిళా విద్యార్థులకు చట్టాల వచ్చి తెలియజేయడం, వారి హక్కులను రక్షించు కోవడం, సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, ప్రతి ఒక్కరు చట్టాల గురించి తెలుసుకోవాలని, ప్రధానంగా ప్రస్తావించబడిన చట్టాలు ఐ టి పి ఏ 1956 ఫోక్సో యాక్ట్ 2012, పోష్ యాక్ట్ 2013ల గురించి క్షుణ్ణంగా వివరించారు.

మహిళలకు రక్షణ చర్యలలో బాగంగా పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఏదైనా ఫిర్యాదు అందిన వెంటనే పోలీసు శాఖ ఎంత సత్వరంగా స్పందిస్తుందో వివరించారు. భారత రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన హక్కులు, మహిళల రక్షణ కోసం అమలులో ఉన్న చట్టాలు మరియు వాటిని సమర్థవంతంగా ఉపయోగించుకునే విధానాలు గురించి అవగాహన పెంపొందించడానికి ప్రత్యేకంగా మాట్లాడారు. మహిళలపై అఘాయిత్యాలు అనేవి లైంగిక



వేధింపులు, గృహ హింస, లైంగిక దాడి, అసభ్యకర ప్రవర్తన వంటి అనేక రూపాలలో ఉండవచ్చు అని వివరించారు. ఈ అఘాయి త్యాలను నిరోధించడానికి భారత ప్రభుత్వంచే అమలు చేయబడుతున్న పాక్షిక చట్టాల గురించి వివరించారు. ముఖ్యంగా, 2013 నాటి క్రిమినల్ లా చట్టం, 2005 నాటి గృహ హింస నిరోధక చట్టం, 2012 నాటి పాక్సో చట్టం వంటి వివిధ చట్టాల గురించి విశ్లేషించారు. ప్రతి మహిళా తన హక్కులను తెలుసుకొని, అన్యాయాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ప్రోత్సహించారు. మహిళల రక్షణ కోసం ఈ చట్టాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించడానికి ప్రతి ఒక్కరూ ఆచరణలోకి తీసుకురావాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డి.ఎస్పీ సుధాకర్ రెడ్డి, మహిళ స్టేషన్ ఎస్. ఐ శాంతమ్మ, ఎస్ ఈ బి ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ రవీంద్ర రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యప్రభ వాహనంపై సుబ్రహ్మణ్యం స్వామి ఉత్సవమూర్తులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం శ్రీవళ్ళి దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఉదయం శ్రీవల్లి దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి వారి ఉత్సవ మూర్తుల విగ్రహాలను పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో శోభామయంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించి దీపదూప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను సూర్యప్రభ వాహనంపై కొలువు తీర్చి శ్రీవల్లి దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి గ్రామోత్సవం కనులుపండుగ నిర్వహించారు. పట్టణ నాలుగు మాడ వీధులు అంతా హరోం. హర. హరోం. హర నామస్మరణలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, దేవస్థానం ఏ.ఈఓ లోకేష్ రెడ్డి,టెంపుల్ సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న 7 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచనల మేరకు ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన వై విశ్వనాథ్ టీమ్ గురువారం శ్రీవారిమెట్టు పార్కింగ్ నుంచి జూపార్కు వైపు కూంబింగ్ చేపట్టారు. జూపార్క్ ప్రహరీ గోడ వద్ద కొందరు వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలు పెడుతూండటాన్ని గమనించారు. టాస్క్ ఫోర్సు సిబ్బంది రాక గమనించి ఆ వ్యక్తులు పారిపోయారు. ఆ ప్రాంతంలో తరలించేందుకు సిద్ధంగా ఉంచిన ఎర్రచందనం దుంగలు నాలుగు కారుతోపాటు స్వాధీనం చేసుకొని పారిపోయిన వారి కోసం గాలింపు ముమ్మరం చేశారు. అలాగే తిరుమల రెండవ ఘాట్ రోడ్డు 36వ కల్వర్టు వద్ద అనుమానిత ప్రాంతాలను తనిఖీ చేసుకుని వెళుతుండగా అక్కడ ముగ్గురు అనుమానిత వ్యక్తులు కనిపించారు. వీరిని ప్రశ్నించగా వీరిని జూపార్కు సమీపం నుంచి పారిపోయిన వ్యక్తులుగా గుర్తించారు. వీరిని అదుపులోకి తీసుకుని, సమీపంలో దాచిఉంచిన మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరుకు చెందిన గోపి అయ్యాకన్ను(26), శివరాజ్ మాణి క్యం(39), గోవిందరాజ్ (32)లుగా గుర్తించారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించి వీరుపై సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# భక్తులకు సరసమైన ధరలతో రుచికరమైన ఆహారాన్ని అందించాలి

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఆహార భద్రత ప్రమాణాలపై అన్నప్రసాదం సిబ్బంది మరియు హెూటల్ యజమానులకు శిక్షణ. పెద్ద, జనతా క్యాంటీన్‌లలో ప్రమాణాలను మెరుగుపరుచుకునేందుకు ఆగస్టు 5వ తేదీ వరకు సమయం. ప్రతి హెూటల్‌లో ధరల పట్టిక తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి టీటీడీ ఈఓ శ్యామలరావు తెలిపారు. తిరుమలకు వచ్చే భక్తులకు సరసమైన ధరలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడమే టీటీడీ లక్ష్యమని ఈఓ శ్యామలరావు చెప్పారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఫుడ్‌సేఫ్టీ విభాగంవారు అన్నప్రసాదం సిబ్బందికి, పెద్ద, జనతా క్యాంటీన్‌ల నిర్వాహకులకు త్వరలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి హెూటల్ లో ధరల పట్టికను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ప్రమాణాలను మెరుగుపరుచుకునేందుకు ఆగస్టు 5వరకు సమయం ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. తిరుమల గోకులం విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం టీటీడీ ఈవో, ఫుడ్‌సేఫ్టీ శాఖ అధికారులతో తిరుమలలోని పెద్ద, జనతా క్యాంటీన్‌లపై సమావేశం నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు, ఫుడ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై సవివరమైన పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌ను అందించారు. ఇందులో తిరుమలలోని అన్ని రెస్టారెంట్లు, తినుబండారాల తయారీదారులు అనుసరించాల్సిన పరిశుభ్రత, పారిశుద్ధ్య పద్ధతులు తెలిపారు. ఆహారం చెడిపోవడం వల్ల కలిగే భౌతిక-రసాయన-జీవ ప్రమాదాలు, ముడి సరుకులు నిల్వ చేసే పద్ధతులు, వృధా నిర్మూలన ప్రణాళిక, ఆహారభద్రత చట్టాలు, చట్టాలలో ఉల్లంఘన శిక్షలు తెలియజేశారు. ఆహార వ్యాపార నిర్వాహకులకు చాలా అవసరమైన ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ శిక్షణా సంబంధిత విషయాలు వివరించారు. ఈ సమావేశంలో జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈఓలు ఆశాజ్యోతి, విజయలక్ష్మి, ఇంచార్జ్ ఆరోగ్యశాఖ అధికారి డా. సునీల్ కుమార్, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి జీఎల్ఎన్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ తప్పనిసరి

**శాంతిపురం: మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలంలోని హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు విధిగా ఈకేవైసీ చేయించుకోవాలని నిర్వాహకులు మంజునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని ప్రకటన చేసిన నేపథ్యంలో ఈకేవైసీ నమోదు తప్పనిసరి కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో వినియోగదారులు విధిగా శాంతిపురం గవర్నమెంట్ హాస్పటల్ ఎదురుగా ఉన్న తమ హెచ్‌పీగ్యాస్ వాల్యూ షాప్, రాళ్ళబుదుగురు సమీపంలోని రామిగాని పల్లి వద్ద ఉన్న తమ ప్రధాన కార్యాలయంలో తమ వేలిముద్రలు లేదా ముఖ గుర్తింపు నమోదు తో ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన కోరారు.

## చంద్రబాబు గెలుపుకోసం 49 రోజులు కంకణాలు కట్టుకొని ప్రచారం

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, కుప్పంలో



అత్యధిక మెజార్టీతోగెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వాలని కొంతమంది తెలుగు యువత 49 రోజులు కంకణాలు కట్టుకొని ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి సతీమణి నారాభువనేశ్వరి కుప్పం నియోజకవర్గం నాలుగు రోజులు పర్యటనలో భాగంగా యువత ఆమెను కలిసి కంకణాలను ఆమె చేతులు మీదుగా తీపించు కున్నారు. యువత మాట్లాడుతూ వన్నియ కుల క్షత్రియ తరుపన పెద్ద బంగారనత్తం ధర్మ రాజులు గుడి దగ్గర కంకణాలు కట్టుకొని యువత 49 రోజులుగా నిర్విరామంగా ప్రచారం చేసి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించుకున్న తర్వాత శుక్రవారం నారా భువనేశ్వరిమ్మ చేతులు మీదుగా కంకణాలు తిపించుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో మారిషస్ విద్యుచ్ఛక్తి పబ్లిక్ యుటిలిటీస్ మంత్రి జార్జేస్ పీఎర్రే లెస్ జోన్ గార్డ్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి సుజాతలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానం తరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



## ఘనంగా కైలాస గౌరీ వ్రతం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మహాశక్తి పీఠం పొన్నియమ్మన్ ఆలయంలో కైలాస గౌరీ



వ్రతం శుక్రవారం ఆగమోక్తంగా సాగింది ఈ పూజా కార్యక్రమంలో, డాక్టర్ సి కె లావణ్య బాబు పాల్గొని జగన్మాత ఆదిపరాశక్తి త్రికరణ శుద్ధితో కుంకుమార్చన గావించి కైలాస గౌరీ శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ పూజ కైంకర్యాల్లో పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సికె లావణ్య బాబు మాట్లాడుతూ భర్త ప్రేమానురాగాలు పొందడానికి పాత తరం మహిళా మణులు, రాణులు, సతీ సావిత్రి లాంటి వాళ్లు అత్యంత పవిత్రమైన మనసుతో త్రికరణ శుద్ధితో చేసే పవిత్ర వ్రతం. కైలాస గౌరీ వ్రతం పురాణాల్లో ఈ వ్రతం గురించి అనేక విధాలుగా చెప్పబడి ఉంది. ఇక చారిత్రక నేపథ్యం చూస్తే ఆడవారికి ఆభరణాలు ఆస్తిపాస్తుల కంటే భర్త ప్రేమానురాగాలేఎక్కువ ఆనందాన్ని ఇస్తాయి. భర్త తన పట్ల ప్రేమగా ఉంటే ఆడవారు ప్రపంచాన్ని మరిచిపోతారు. అయితే అదృష్టం అందరికీ ఉండదు. కానీ కైలాస గౌరి రతం చేయడం వల్ల భర్త ప్రేమను సంపూర్ణంగా పొందవచ్చని పురాణాలు తెలుపుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై పశుగ్రాస విత్తన సరాఫరా

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** పాడి రైతులకు రాయితీపై పశుగ్రాస విత్తనాలను తయ్యూరు పశువైద్యశాలలో పాడి రైతులకు శుక్రవారం సరాఫరా చేశారు. ఎస్ఆర్ పురం మండలంకు 75% సబ్సిడీపై 1000 కేజీల జొన్నలు మరియు 1500 కేజీల మొక్కజొన్నలు ఎస్ఆర్ పురం, తయ్యూరు పశువైద్య శాలలో అందుబాటులో ఉన్నాయని ఎస్ఆర్ పురం, తయ్యూరు పశు వైద్య అధికారి శ్రీ విద్య తెలిపారు. ఈమె మాట్లాడుతూ మార్కెట్ రేటు ప్రకారం కేజీ జొన్నలు



రూ.92లు కాగా75% సబ్సిడీపై 23, కేజీ మొక్కజొన్నలు 68 కాగా 75% సబ్సిడీపై 17లకు సరఫరా చేస్తున్నామన్నారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డ్, భూమి పట్టా పాస్ బుక్ తీసుకురావాలని తెలిపారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో రాసనపల్లి గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష మాట్లా డుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ అనూష తెలి పారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవా లని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా



చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు80 మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, ఉమా మహేశ్వరి, కవిత మల్లిగా, శిరీష, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ్ దివస్ రజోత్సవం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** కార్గిల్ యుద్ధంలో భారత్ పాకిస్తాన్ పై విజయం సాధించి నేటికి సరిగ్గా 25 సంవత్సరాలు అయింది. ఈ యుద్ధంలో భారత సైన్యం ప్రదర్శించిన అసమాన్య ధైర్య సాహసాలు సౌర్య ప్రతాపాలు గుర్తు చేసుకుంటూ వారి పట్ల మన కృతజ్ఞతను చాటుకోవడంతోపాటు సంఘీభావాన్ని తెలియజేయడానికి నేడు భారతీయ జనతా పార్టీ గుడిపాల మండలం కుప్పిగానిపల్లి గ్రామంలో కార్గిల్ విజయ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్గిల్ యుద్ధం పై ప్రజలలో అవగాహన కల్పించడం, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న విశ్రాంత సైనికులను గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి సీనియర్ నేత చిట్టి బాబు కొల్లా మాట్లాడుతూ శ్రీనగర్ నుండి 205 కిలోమీటర్ల దూరంలో ఉన్న కార్గిల్ పట్టణం వద్ద 1999లో మే నెల నుండి జూలై వరకు భారత్ పాకిస్తాన్ల మధ్య యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో 527 మంది భారత సైనికులు వీరమరణం పొందారు. 1363 సైనికులు క్షతగాత్రులు అయ్యారు. చివరకు భారత సైనికులు విజయం సాధించారని ,అప్పటినుండి ఈ విజయ దివస్ ను ప్రతి సంవత్సరం 26 జూలైన జరుపుకుంటున్నామని చిట్టి బాబు తెలిపారు. కార్గిల్ విజయ్ దివస్ రజతోత్సవ సందర్భంగా మన దేశ సైనికులకు ఒక సెల్యూట్ చేసి బిజెపి సీనియర్ నాయకుల కార్గిల్ యుద్ధంలో భారత్ పాకిస్తాన్ పై విజయం సాధించి నేటికి సరిగ్గా 25 సంవత్సరాలు అయింది. ఈ యుద్ధంలో భారత సైన్యం ప్రదర్శించిన అసమాన్య ధైర్య సాహసాలు సౌర్య ప్రతాపాలు గుర్తు చేసుకుంటూ వారి పట్ల మన కృతజ్ఞతను చాటుకోవడంతోపాటు సంఘీభావాన్ని తెలియజేయడానికి నేడు భారతీయ జనతా పార్టీ గుడిపాల మండలం కుప్పిగానిపల్లి గ్రామంలో కార్గిల్ విజయ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు. కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు నంది మాధవ, చంద్రబాబు, రవి విశ్రాంత సైనికులు, జిల్లా, మండల స్థాయి బిజెపి నాయకులు చిట్టి చాటుకుందాం అని కోరారు. తర్వాత కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న విశ్రాంత సైనిక అధికారులు శేషాద్రి కుమార్, సుబ్రహ్మణ్యం సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు నంది మాధవ, చంద్రబాబు, రవి విశ్రాంత సైనికులు, జిల్లా, మండల స్థాయి బిజెపి నాయకులు చిట్టి బాబు కొల్లా, బ్రహ్మానంద రెడ్డి, రామభద్ర, సోమనాథ్ గౌడ్, దేవరాజ్ , సాయి ప్రతాప్, శేఖర్, సింధు కుమార్ జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఆదిలక్ష్మి మృతి పట్ల సంతాపం

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలం రాయల్ చెరువు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకురాలు ఆదిలక్ష్మి మృతి పట్ల పార్టీకి తీరనిలోటు అని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఈమె మృతదేహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి గణేష్, దాము గోవింద్ స్వామి చిన్న కుప్పారెడ్డి నరేష్ తదితరులు సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్సిటీలో బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది పలు రకాల సమస్యలపై వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు గుర్రంకొండ శ్రీధర్, నెల్లూరు సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎస్వీయూ సెనేట్ హాల్లో శుక్రవారం నిర్వహించిన మొదటి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో ఉపాధ్యక్షులుగా కోటగారం మురళి, జాయింట్ సెక్రెటరీగా ముత్తు వేలు, ట్రెజరర్‌గా గురుప్రసాద్‌ను ఎన్నుకున్నట్లు కార్యదర్శి నెల్లూరు సుబ్రహ్మణ్యం వెల్లడించారు. అలాగే ఈ సమావేశంలో 22 మంది ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారని తెలిపారు. వారు మాట్లాడుతూ మాజీ అధ్యక్షుడు పీకే సుబ్రహ్మణ్యంను సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సంఘం మీడియా కోఆర్డినేటర్‌గా మనోజ్ కుమార్ సింగ్‌ను ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఎన్ను కోవడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రెటరీ, ట్రెజరర్లను ఇతర సభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు ఘనంగా సన్మానించారు.



## జగన్ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజలకు సమాధానం చెప్పండి

### - శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దమ్ముంటే అసెంబ్లీ కొచ్చి మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రకటనలో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సవాల్ విసిరారు. ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలు వైయస్సార్ పార్టీ పరిపాలనలో మీరు చేసిన అరాచకాలు, హత్యలు ఒకొక్కటి వివరిస్తాం. అధికారంలో ఉన్నపుడు ప్రెస్ మీట్ పెట్టని జగన్ ఈరోజు ప్రెస్ మీట్లు మీద ప్రెస్ మీట్లు పెట్టడం చూస్తుంటే అర్థం అవుతుంది జగన్ పరిస్థితి ఏంటో ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశాలకు చర్చిలో పాల్గొనాలని హితవు పలికారు.

## 10మంది స్మగ్లర్లు అరెస్టు

### 6 ఎర్రచందనం దుంగలు, 2కార్లు స్వాధీనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** దొంగ చాటుగా ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న



పదిమంది ఎర్రచందనం స్మగ్లర్ల ం టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బ రాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచు బాబు సూచనల మేరకు ఆర్ఐ కే. కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కే. సురేష్ బాబుకు చెందిన టీమ్ దొరవారి సత్రం నాయుడుపేట అటవీ ప్రాంతం వైపు కూంబింగ్ చేపట్టారు. సూళ్లూరుపేట బీటు పరిధిలో తల్లంపాడు గ్రామం సమీపంలో నెల్లూరు-చెన్నై జాతీయ రహదారిలో వాహనాలను తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో రెండు కార్లు అటుగా వచ్చి, టాస్క్ ఫోర్సు పోలీసులను చూసి, కొద్ది దూరంలోనే వాహనాలు ఆపేసి, పారిపోయే ప్రయత్నం చేశారు. అది గమనించిన టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని వెంబడించి 10మందిని పట్టుకోగలిగారు. వారిని తమిళనాడు వేలూరు జిల్లా ఆనైకట్టుకు చెందిన రాజమణి గోవిందస్వామి (41), విజయకుమార్ (32), శివకుమార్ వెల్లియన్ (26), కుమార్ ముత్తు (29), అరుల్ ముత్తుస్వామి (23), ప్రభు రాజి (25), ఆశోక్ కుమార్ (29), ఎం.గోపి (26), జ్ఞానశేఖర్ చిన్నతంబి (19), పూవరాసన్ వరదన్ (27)లను అరెస్టు చేశారు. పారిపోయిన మరి కొంత మంది కోసం గాలిస్తున్నారు. వారి నుంచి కారులోని 6ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని కార్లను సీజ్ చేశారు. ఈ కేసును తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌లో సీఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నగరంలో రోడ్డుపై ఆక్రమణలు తొలగింపు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాతో పాటు నగరంలో రోడ్డుపై ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులు క్రమబద్ధీకరించారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేయబట్టి ఫుట్ పాత్ ఆక్రమించిన ఆక్రమణలు తొలగించి రోడ్డుపై ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా చేశారు. జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసులు వారి పరిధిలో రోడ్లను ఆక్రమించుకుని రోడ్లపై వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న ఆక్రమణలను తొలగించేందుకు శుక్రవారం సాయంత్రం స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ తో తిరుపతి రేణిగుంట, శ్రీకాళహస్తి ప్రాంతాలలో రోడ్లపై ఆక్రమణలను పోలీసులు తొలగించి ప్రజా సౌకర్యం ట్రాఫిక్ తలెత్తకుండా చేశారు. రోడ్లపై అనుమానాస్పదంగా సంచ రిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. ఫలితంగా తిరుపతి జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు అమలు చేస్తున్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## కారుతో విద్యార్థులను ఢీ..

### వర్సిటీలో బయట వ్యక్తుల రాకపోకలతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆవరణలో విద్యార్థులకు భద్రత కరువు అవుతుంది. అయితే గత ప్రభుత్వ పాలనలో ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడంతో ఆ పాపం నేడు విద్యార్థుల పాలిట శాపం మారింది. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు మేల్కొని విద్యార్థులకు సరైన భద్రత కల్పించాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 9:30 గంటలు 10:00 ప్రాంతంలో విద్యార్థులు కళాశాలకు బయలుదేరుతున్నప్పుడు ప్రకాశం కూడలి వద్ద బయట వ్యక్తులు చెందిన టాటా సుమో వేగంగా వచ్చి విద్యార్థిని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో విద్యార్థులకు చేతికి కాలికి గాయాలు తగిలి విరిగినట్లు సమాచారం తెలుస్తోంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బయట వ్యక్తులు వర్సిటీకి సంబంధం లేని వ్యక్తులు స్కూటర్లు, వాహనాల్లో రైడింగ్‌లతో పాటు ఆ సాంఘిక కార్యక్రమాలను నిర్వ హించేందుకు వర్సిటీని తమ అడ్డాగా చేసుకున్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రస్తుతం ఉన్నటువంటి ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని, వర్సిటీలో భద్రతను పెంచి, పూర్తిస్థాయిలో బయట వ్యక్తులపై నిఘా ఉంచాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇసుక లభ్యతను ప్రజలకు అందుబాటులో ఉంచి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రతిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారుల ను ఆదేశించారు. శుక్రవారం అమరావతి నుండి నూతన ఇసుక పంపిణీ విధానంపై మైన్స్ జియాలజి ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. అనం తరం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డిస్టిక్ లెవెల్ స్యాండ్ కమిటీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎస్.పి సుబ్బారాయుడు తో కలిసి నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం కోయం బేడు, సూళ్లూరుపేట స్టాక్ పాయింట్లలో



ఇసుక అందుబాటులో కలదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జూలై 8న విడుదల చేసిన ఇసుక విధానం జీవో ఎంఎస్ నెంబర్ 43 మేరకు ఇసుక విధానంను పగడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ ఇసుక విధానంను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందు కు ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ లోని సభ్యులు అందరూ సమన్వయంతో స్టాక్ యార్డ్ ను, అక్రమ రవాణాను అరికట్టడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లా స్థాయి కమిటీ నే కాకుండా నియోజకవర్గ మండల స్థాయి కమిటీలు కూడా సమర్థవంతంగా పనిచేయాలన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఈబి) ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో అంతర్రాష్ట్ర చెక్ పోస్టు ల వద్ద పటిష్ట మైన నిఘా వ్యవస్థ ను ఏర్పాటు చేయాలన్నారు. అంతే కాకుండా ఎడ్లబండ్ల మీద అక్రమంగా ఇసుక రవాణా, నిల్వలు ఉన్న ఎడల వారికి అపరాధ రుసుము విధించబడు తుందని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్. ఓ పెంచల కిషోర్, అడిషనల్ ఎస్.పి వెంకట్రావు , సెబ్ అదనపు ఎస్పీ రాజేంద్ర, ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అశోక్ కుమార్, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, గూడూరు ఆర్‌డిఓలు రవి శంకర్ రెడ్డి, చంద్రమునీ, కిరణ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అధికారి విజయ్ కుమార్, జిల్లా రవాణా అధికారి ఆదినారాయణ భూగర్భ గనుల శాఖ అధికారి ప్రకాష్ కుమార్, డిపిఓ సుశీలాదేవి పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంలో క్రైం లేని రోజే లేదు

### రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని జగన్ చెప్పడం విడ్డూరం

### మీడియా ప్రతినిధులపై కేసులు కేసులు పెట్టి వేధించారు

### భాను ప్రకాష్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జగన్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒక మూల క్రైమ్ జరుగుతూనే ఉండేదని, ఇప్పుడు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా ప్రజలు తీర్పు ఇస్తే ఢిల్లీకి వెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపులో లేదని చెప్పడం చూస్తుంటే పెద్ద డ్రామాగా అనిపిస్తోందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతి నిధి భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని జగన్ డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి కేవలం 44 రోజులు మాత్రమే గడిచాయని, గత వైసిపి ప్రభుత్వ హాయంలో జరిగిన అవినీతిని కేసులను తిరగదుడుతున్న నేపథ్యంలో వాటి నుండి ప్రజల దృష్టి మరల్చడానికి ఈ కొత్త డ్రామాలకు తెరతీసారని అన్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మాజీ సీఎం జగన్ హత్యల గురించి చెప్పారని, వాటి వివరాలు ఇస్తే 24 గంటల్లో బయట పెడతామన్నారు. వికసిత భారత్‌పై దృష్టి పెట్టి అభివృద్ధికి ప్రణాళికలు వేస్తుంటే, ఏదో చేసి ప్రజల దృష్టి మరలచడానికి జగన్ ప్రయత్నిస్తు న్నారని ఎట్టి పరిస్థితుల్లో జగన్ ను బిజెపి అక్కున చేర్చుకునే ప్రసక్తే లేదన్నారు. గత ప్రభుత్వం హాయంలో తిరుపతి మీడియా వ్యక్తులపై కూడా గంజాయి కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గంజాయి ప్రదేశ్ గా మార్చి శాంతి భద్రతలను గురించి జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమరావతి రైతులను అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టారని, జగన్ ఆ రైతుల కాళ్లు పట్టుకొని క్షమాపణ చెప్పాలని అన్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్ధం సంఘటన వెనుకున్న సూత్రధారులను నాలుగు రోజుల్లో బయటపెడతామని స్పష్టం చేశారు. వైసిపి నాయకులు గడిచిన ఎన్నికల్లో వందల కోట్ల రూపా యలు ఖర్చు చేశారని అన్నారు. టీడీఆర్ కుంభకోణం తిరుపతిలోనే కాదు రాష్ట్రంలో అంతా ఉందన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు పూనగంట భాస్కర్, అజయ్ కుమార్, వరప్రసాద్, సుబ్బు యాదవ్, జీవన్ రాయల్ పాల్గొన్నారు.



## మానవ మృగాల చేతిలో బలవుతున్న చిన్నారులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న అత్యాచారా లను అరికట్టాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శ్రీకాళ హస్తిలో ర్యాలీని నిర్వహించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మానవ మృగాల చేతిలో యువతలో బలై పోతున్నారని. ఇలాంటివి జరగడానికి గంజాయి, డ్రగ్స్ వంటివి వాడ వాడలా విస్తృతంగా ప్రవహించడమే కారణ మని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ కార్యదర్శి కోగిలి ముని చందు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడి నెలలు కాకముందే రాష్ట్రంలో పలుచోట్ల యదేచ్ఛగా అత్యాచారాలు జరగడం చూస్తున్నాం మరి ప్రస్తుత ప్రభుత్వం ఈ మారణ హోమాన్ని ఖండిస్తూ ఎటువంటి చర్య చేపట్టకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది అన్నారు. నారా చంద్రబాబునాయుడు మీరిచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో స్త్రీలకు ఉచిత



ఆర్టీసీ బస్సు ప్రయాణం నెలకి 1800 సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు ఇవన్నీ కాదయ్యా కావాల్సింది స్త్రీలకు భద్రత ,స్వేచ్ఛ, స్వతంత్రం. ఇంట్లో నుంచి స్కూలుకు కాలేజీకి పొట్ట నింపుకోవడానికి పనికో వెళు ్నటువంటి ఆడబిడ్డలకు అంతే స్వేచ్ఛగా ఇంటికి రావడం మాకు కావాలన్నారు అదే విధంగా రాష్ట్ర డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్ ఎన్నికలకు ముందు భావితరాల భవిష్యత్తు నా బాధ్యత అంటూ ప్రగడ్బాలు పలికి ఈరోజు భారీ మెజారిటీతో గెలుపొందాక ఇటువంటి అత్యాచారాలపై స్పందించకపోవడం చూస్తుంటే ఆ మాటలన్నీ ఎలక్షన్లో వారు గెలవడానికి చెప్పిన అబద్ధాలుగా మేము తీసుకోవచ్చా అని అడుగుతున్నాం జనసేనలో ఉన్న మహిళలు మాత్రమే వీర మహిళలు కాదయ్యా రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళ ఓటు వేస్తేనే మీరు గెలిచారని గుర్తించుకోండి వరుసగా ఇన్ని అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ వారిపై ఎటువంటి చర్యలని తీసుకోకపోవడం వారిని శిక్షించకపోవడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నాం ఇకనైనా ఇటు వంటి చర్యలు జరగకుండా ఉండాలంటే కాగితాలకే పరిమితమైన దిశ నిర్భయ ఫోక్సో వంటి చట్టాలను కఠినంగా అవలంబిస్తూ ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినంగా అవలంబిస్తే గాని ఇటువంటి చర్యలకు అడ్డుకట్ట వేయలేమని తెలియ జేస్తున్నాం లేని పక్షంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ గా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి అభి, సతీష్, షాహిద్, జయప్రకాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.